



నిజాలు నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 25 సంచిక : 50 శనివారం, నవంబర్ 15, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## జూబ్లీహిల్స్‌లో
# ప్రజలు విలక్షణమైన తీర్పు

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా...
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధాన మని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. మిగతా2లో...



- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



## బీహార్‌లో ఎన్‌డిఎ
# సునామీ
## 202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి

**పాట్నా,నవంబర్ 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని మిగతా2లో...

## అభివృద్ధి, సంక్షేమంలో
# బాబు రోల్ మోడల్


- హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు
- మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు
- విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విశాఖపట్టణం, నవంబర్ 14:** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. మిగతా2లో...

## గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా
# విశాఖపట్నం

- 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం
- విజనరీ సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం
- ఎపి గురించే కాకుండా దేశం గురించి ఆలోచించే నేత చంద్రబాబు
- సిఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్


2లో

## ఏపీకి గ్రోత్ కారిడార్‌గా
# విశాఖపట్నం అభివృద్ధి

- అమరావతిని, విశాఖను పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు
- ఏపీకి వచ్చే పెట్టుబడులకు త్వరితంగా అనుమతులు
- సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్




**విశాఖపట్టణం, నవంబర్ 14:** దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం తయారవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మిగతా2లో...



# వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం
## - జూబ్లీహిల్స్ విజయంపై పిసిసి చీఫ్

**నిజామాబాద్, నవంబర్ 14:** వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడంతో నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మిగతా2లో...

## ఎంఐఎం మద్దతుతోనే జూబ్లీహిల్స్‌లో
# కాంగ్రెస్ విజయం
## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్ 14:** ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మిగతా2లో...


2లో

## జూబ్లీహిల్స్‌లో
# బిఆర్ఎస్ ఓటమి
## - కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్

## రాజకీయాల్లో గెలుపోటములు
# సహజం

- ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు
- ప్రతిపక్ష పార్టీగా కొట్లాడుతూనే ఉంటాం
- జూబ్లీహిల్స్ ఓటమిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్




**హైదరాబాద్, నవంబర్ 14:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో
# ఉప ఎన్నిక

- అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది
- ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ



**హైదరాబాద్, నవంబర్ 14:**

జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను మిగతా2లో...

# బీహార్‌లో ఎన్‌డిఏ సునామీ

(మొదటి పేజీ తరువాయి)

నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగట్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఏన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం

**విశాఖపట్టణం, నవంబర్ 14:** గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డ అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని గోయల్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా మని పీయూష్ గోయల్ వెల్లడించారు. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుదైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని పీయూష్ గోయల్ వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినందనీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్దాలను బీఆర్ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండంటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ఓటమి

### - కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్

**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత (ఐజీలతిబిఠజీ) ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఆసక్తికరంగా మారింది. ' కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ఆమె ట్వీట్ చేశారు. ఇవాళ వెలువడిన జూబ్లీహిల్స్ ఫలితాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

# అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

# ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. అమరావతి నిర్మాణం, విశాఖ అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని ఉద్ఘాటించారు. ఏపీకి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో, కేంద్రంలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్లు ఉన్నాయని నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెడితే వాటిని ప్రభుత్వ పెట్టుబడులుగా భావించి వారందరికీ అండగా నిలుస్తున్నామని మాటిచ్చారు. 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడానికి కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ సహకరిస్తున్నారని మంత్రి నారా లోకేష్, పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారతదేశం, ఆంధ్ ప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏడు ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. కొత్తగా మరో ఏడు ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని వివరించారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్లు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు. జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది.

# వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేరుస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ పాలనకు నిదర్శమని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల విజయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తోందన్నారు. వచ్చే 8 ఏండ్లు తెలంగాణలో మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం అవ్వడం బాధాకరమన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం మంచి పరిణామం కాదని అన్నారు. యువత ఓటు హక్కును వినిగించుకోలేదన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం బీజేపీ పని చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటైనా.. కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం కాంగ్రెస్ కార్యకర్తలకు అంకితం ఇస్తామని ప్రకటించారు.

# ఎంఐఎం మద్దతుతోనే జూబ్లీహిల్స్‌లో

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్య్రం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన అర్బన్ బ్యాంక్ పాలకవర్గం... రాజకీయాలకు అతీతంగా బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు





**చర్చ :- కరీంనగర్ :**కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పాలక మండలి ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయానికి దోహదం చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను...బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ పాలకమండలి సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అందించిన మార్గదర్శకత, సహకారం తమ విజయానికి బలమైన ఆధారమైందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. నా రాజకీయ జీవితం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా మొదలైందని గుర్తుచేశారు. బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ మరియు పాలకవర్గ సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు పాలకవర్గం మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కూడ సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లూరులో ఘనంగా బాలల దినోత్సవం



**చర్చ, సత్తుపల్లి:**కల్లూరు పట్టణంలోని తెలంగాణ గ్రామర్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారతదేశపు మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఇస్మాయిల్




అన్నారు. బాలల దినోత్సవం ప్రాధాన్యం, పండిట్ నెహ్రూకు పిల్లల పట్ల ఉన్న ప్రేమ, విద్యపై ఆయన దూరదృష్టిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయుల తరపున సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, సందేశాలు ప్రదర్శించి పిల్లల్లో ఉత్సాహాన్ని పెంచారు. పిల్లల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారి ప్రతిభను వెలికితీసే అవకాశాన్ని కల్పించామని అన్నారు. విద్య, క్రమశిక్షణ, సమగ్ర అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ షేక్ జానిమియా, కరస్పాండెంట్ రంజిత్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కేశవ రావులు విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యాన విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు





**చర్చ, అశ్వారావుపేట:** కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో రూరల్ హార్టికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మం డల పరిధిలోని అచ్యుతాపురం, నారం వారిగూడెం గ్రామాలలో శుక్రవారం రైతు అవగాహన సదస్సు, ఉద్యాన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ఆకృతులతో భూసార పరీక్షలు, జీవన ఎరువులు, హరిత గృహాలు, బహుళ అంతస్తుల పంటలు, తేనెటీగల పెంపకం, వర్మీ కంపోస్టింగ్ లాంటి ఉద్యాన రంగంలోని వివిధ ఆధునిక విశేషాల గురించి వివరించారు. అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ విజయ క్రిష్ణ, మోజర్ల ఉద్యాన కళాశాల ఉపాధ్యాయులు భాస్కర్లు మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన మెలకువలు, ఉద్యాన పంటల్లోని వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సత్య సాగర్, శివ, నేతాజీ, అభినయ్, అజయ్, యశ్వంత్, కృష్ణ కుమార్, వంశీ, ధర్మతేజ, నగేష్, సురేంద్రలతోపాటు గ్రామ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే జారె



**చర్చ, అశ్వారావుపేట:** దమ్మపేట మండల కేంద్రంలో ప్రస్తుతం జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. ప్రజలకు త్వరగా ఉపయో గపడేలా పనులు ఎంతవరకు వచ్చాయో, వాటి నాణ్యత ఎలా ఉందో తెలుసుకోవడానికి ఎమ్మెల్యే ఈ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ నిధులు వృథా కాకుండా, పనులు నాణ్యతతో చేయడం చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కదిలించిన ఇతివృత్తాలే కథలుగా మారాయి

- పోతురాజు కథా సంకలనం 'నాన్నే నాహీరో' పుస్తక సమీక్ష
- అభినందించిన పలువురు విద్యావేత్తలు

**చర్చ, సత్తుపల్లి:**మన నిత్య జీవితంలో ఎదురయ్యే సంఘటనలు కొన్ని హృదయాలను కదిలిస్థాయని, ఆవుల పోతురాజును కదిలించిన సంఘటనలు కథలుగా మారాయని సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి రచించిన 'నాన్నే నాహీరో' పుస్తక సమీక్షా కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఎస్.కే.సోందు అధ్యక్షతన 'గార్లపాటి%-%బొల్లేపల్లి' ట్రస్ట్ ఆద్వర్యంలో జరిగిన ఈ సమీక్షా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే పోతురాజు తన ప్రతిభను చూపడం ప్రభుత్వ పాఠశాలలకు గర్వ కారణమని అన్నారు. ఆలోచనలు అందరికీ ఉంటాయి కాని... కవుల ఆలోచనలు అక్షర రూపం దాలుస్తాయని అభివర్ణించారు. పోతురాజు ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయని రమాదేవిని, ఆర్థిక సహకారం అందించిన ముదుంబై రామానుజాచార్యులును, ప్రచురించిన 'గార్లపాటి%-%బొల్లేపల్లి' ట్రస్ట్ను అభినందించారు.




విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చిమ్మపూడి కళ్యాణ శర్మ పుస్తక సమీక్ష నిర్వహించారు. పుస్తకంలోని 20 కథలు విభిన్నమైనవని అన్నారు. నైతిక విలువలు, సామాజిక, సందేశాత్మక విషయాలతోపాటు వర్తమాన సంఘటనలు కూడా కథలుగా రూపు దిద్దుకున్నాయని వివరిస్తూ, అందులోని కథలు ఓటు నోటు, చెరువు చోరీ, మా పల్లె మొదలగు కథలను ఉదహరించారు. అనంతరం పుస్తకరచయిత పోతురాజు, తల్లిదండ్రులు తిరుపతమ్మ, యాకయ్య దంపతులను, రామానుజాచార్యులు, కళ్యాణ శర్మ, రాజేశ్వరరావు సత్కరించారు.

- వేయి వేమన శతక పుస్తకాలు ముద్రించిన రమాదేవి దంపతులు




ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి, వెంకటాచార్యులు దంపతులు ముద్రించిన వేయి వేమన శతక పుస్తకాలను మండల విద్యాధికారి రాజేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోందు కలసి విద్యార్థులకు అందచేశారు. రమాదేవి దంపతులు తమ మనుమడు కౌస్తుభనందన్ రామ్ జన్మదిన సందర్భంగా రూ.10 వేల విలువగల వేయి వేమన శతక పద్య పుస్తకాలను ప్రచురించారు. ఈ సందర్భంగా అతిథులు రామాదేవి, వెంకటాచార్యులు దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, సోమయ్య, సుదర్శన్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా మొక్కజొన్న విత్తనాలు రసాయనాలు పంపిణీ కార్యక్రమం





**చర్చ:- అక్కన్నపేట :**మండలంలో శుక్రవారం రోజున తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో బోరింగ్ తండాలో మొక్కజొన్నలో మేలైన యజమాన్య పద్ధతులపై అవగాహన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు మొక్కజొన్న విత్తనం డిహెచ్ఎం 206 అనే హైబ్రిడ్ రకమును అక్కన్నపేట్ మండలం నందు రైతుల పొలాల్లో పరిశీలించడానికి 25 మంది రైతులకు విత్తనాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ మొక్కజొన్న పరిశోధన విభాగం నుండి డాక్టర్ ఆర్ సుశీల మాట్లాడుతూ 206 హైబ్రిడ్ విత్తనం రకం నీటి ఎద్దడిని ఎండు తెగులను తట్టుకోవడమే గాక అధిక దిగుబడి వస్తుందని తెలిపారు తర్వాత జిల్లా వ్యవసాయ అధికారిని స్వరూపారాణి మాట్లాడుతూ మొక్కజొన్న పంటతో అధిక దిగుబడులు పొందాలని జిల్లాలో యూరియా కొరత లేదని యాసంగికి సరిపడా యూరియా అందుబాటులో ఉంది అని తెలిపారు వ్యవసాయ పరిశోధన స్థానం దోర్నాల శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మొక్కజొన్నలో మేలైన యజమాన్య పద్ధతులపై
అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్లవి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నయంగా మొక్కజొన్న పంటను రైతులు వేసుకున్నట్లయితే రైతులు నికర ఆదాయం తో పాటు పంట మార్పిడి జరుగుతుందని అదేవిధంగా మార్చి ఏప్రిల్ మాసాలలో పడే వడగళ్ల నుంచి కూడా రైతులు పంటను కాపాడుకోవచ్చు అని తెలిపారు మార్కెట్లో లభ్యమవుతున్న ప్రైవేట్ మొక్కజొన్న విత్తనాలకు దీటుగా వ్యవసాయ పరిశోధన కేంద్రం నుంచి విడుదలైన రకాలు సమర్థవంతంగా చీడపీడలను తట్టుకొని వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులకు మంచి దిగుబడులను అందిస్తాయి కావున రైతాంగం అధిక ధరలు ఉన్న ప్రైవేట్ విత్తనాలకు బదులుగా పరిశోధనా స్థానం నుంచి వెలువడిన విత్తనాలను వాడుకొని మంచి నికర ఆదాయం పొందవచ్చునని సూచించారు వరితో పోల్చుకుంటే మొక్కజొన్న పంట కాలం తక్కువ నికర ఆదాయం అధికం అని తెలిపారు యాసంగిలో 40 నుండి 45 క్వింటాళ్లు ఎకరాకు తీయవచ్చునని అంతేకాకుండా గింజల బరువు అధికంగా ఉండడం ఒక కండేకి దాదాపుగా 14 నుండి 18 వరసలు ఒక వరుసకి 38 నుండి 39 గింజలు ఉండడం గమనించడం జరిగింది అంతేకాకుండా ఎండు తెగులు కంకి మూతి వరకు నిండి అధిక దిగుబడి రావడానికి దోహద పడు తుంది కావున రైతులు ఈ రకాలను ఎంచుకొని అధిక దిగుబ డులను పొందగలరని సూచించారు రైతులకు జొన్న విత్తనాలను పంపిణీ చేశారు శాస్త్రవేత్త డాక్టర్ అనూష మాట్లాడుతూ మొక్కజొన్నలు వివిధ పురుగులు తెగుళ్ల యజమాన్యం గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత అక్కన్నపేట మండల రైతులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చట్టాలున్నాయి

- జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్
- జన సంద్రంలా సాగిన 'చైతన్యం
- డ్రగ్స్‌పై యుద్ధం' ముగింపు ర్యాలీ



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**డ్రగ్స్ తయారీ, సరఫరా, విక్రయం, వాడకం అనేది క్షమించరాని నేరం అని, మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చట్టాలున్నాయని, ఈ చట్టం కింద నేరం రుజువైతే కఠిన కారాగార శిక్షలు, భారీ జరిమానాలు ఉంటాయని జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గతరువ 15వ తేదీ నుండి శుక్రవారం వరకు నెలరోజులపాటు 'చైతన్యం %-% డ్రగ్స్ పై యుద్ధం' పేరుతో అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం



ముగింపు కార్యక్రమం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం భారీ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, నేరస్తులకు విధించే శిక్షలు, న్యాయ వ్యవస్థ పాత్ర గురించి వివరించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టం ఎంత కఠినంగా ఉంటుందో వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ పోలీసులకు, ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### డ్రగ్స్ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవరోధం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ప్రభుత్వ యంత్రాంగం తరఫున డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను, అభివృద్ధికి డ్రగ్స్ లేని సమాజం యొక్క అవశ్యకతను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వివరించారు. నెల రోజులపాటు ఎస్పీ సారధ్యలో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖను, చైతన్యం అవగాహనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న యువతను, విద్యార్థులను అభినందించారు. డ్రగ్స్ సమస్య కేవలం చట్టాన్ని అమలు చేసే సమస్య కాదని, ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధమని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో పోలీసులతోపాటు ప్రభుత్వ యంత్రాంగమైన విద్య, వైద్యం, సంక్షేమ శాఖలు చురుగ్గా పాల్గొనాలని చెప్పారు. జిల్లాలోని విద్యా సంస్థలు, హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద





కార్యకలాపాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్భయంగా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన వారికి సరైన చికిత్స, పునరావాస సౌకర్యాలు కల్పించడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

### డ్రగ్స్ నియంత్రణపై యుద్ధం అనివార్యం: కోరం కనకయ్య, ఇల్లందు ఎమ్మెల్యే

యువతను చిత్తుచేస్తున్న డ్రగ్స్‌పై యుద్ధం చేయడం అనివార్యమని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల ప్రచార కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యువతను, విద్యార్థులను మాదక ద్రవ్యాల (డ్రగ్స్) కోరల నుండి రక్షించడం అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ముఖ్యంగా విద్యా సంస్థలు, కళాశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావడం గర్వకారణమన్నారు.

### పోలీసులతోపాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు

డ్రగ్స్ వాడకం అనేది వ్యక్తిగత సమస్య కాదని, ఇది సామాజిక రుగ్మత అని, దీనిపై పోలీసులతోపాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలని ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఈ చైతన్యం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ముగింపు వేడుకలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు, స్వచ్ఛంద సంస్థలకు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాను డ్రగ్స్ రహిత భద్రాద్రిగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా తమకు తెలియజేయాలని కోరారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా అతిథులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ జానయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, డిఎస్పీలు రెహమాన్, చంద్రభాను, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, అశోక్, సత్యనారాయణ, స్థానికులు, విద్యార్థులు, ప్రజాప్రతినిదులు, పుర ప్రముఖులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు గ్రంధాలయాలు ఉపయోగకరం

- గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొత్తగూడెంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత మాజీ ప్రధాని నెహ్రూ, ఎస్ఆర్ రంగనాథన్‌ల చిత్రపటాలకి పూలమాలవేసి నివాళి అర్పించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షతన జరిగిన గ్రంథాలయ వారోత్సవాలలో కలెక్టర్ మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడినవని ఇలాంటి మౌలిక సదుపాయాలు తన చిన్నతనములో లేవని, ఈ రోజుల్లో ఇన్ని సదుపాయాలు ఉన్న గ్రంథాలయాలు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు జ్ఞానాన్ని సంపాదించుటకు అన్నివిధాలా తోడ్పడుతున్నాయని అన్నారు. ఇంటర్నెట్, వైఫైల కంటే పుస్తక జ్ఞానం అనేది చాలా ముఖ్యమని, పుస్తకాల ద్వారానే విజ్ఞానం దొరుకుతుందని, వాటిని మన నిత్యజీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలని చెప్పారు. గ్రంథాల మౌలిక సదుపాయాల కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు బాధ్యతను అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి.మణిమృదుల, శాఖ గ్రంథ పాలకులు మధుబాబు, వాణి, జానీ, రుక్మిణి, వివిధ పాఠశాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి కలెక్టర్ పమేలా సత్పతి





**చర్చ :- కరీంనగర్ :** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చొప్పదండిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు తెలుసుకున్నారు. డెలివరీ రూమ్, వార్డులు, మందులు ఇచ్చే గది పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడున్న పేషంట్లను వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.. అవసరమైన మందులు సిబ్బంది అందిసు_న్నారా అని తెలుసుకున్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తనకు సూచించారు. చికిత్స, పరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చేవారి ఆధార్, ఫోన్ నెంబర్ తీసుకోవాలన్నారు.
ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద వైద్య పరీక్షలు చేసుకునే వారి సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం ఆరోగ్య మహిళ కింద 76 మంది పరీక్షలు చేసుకున్నట్లు కలెక్టర్ కు సిబ్బంది వివరించారు. రికార్డులను సరిగా మెయింటెన్ చేస్తూ.. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్ పోలీసు కమీషనరేట్ లోని బ్లూ కోల్ట్స్ విభాగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్లు

- ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్న మహిళా పోలీసులు ప్రజలతో పెంపొందుతున్న సత్సంబంధాలు
- మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవి
- పోలీసులకు సహకరిస్తున్న అన్నీ వర్గాల ప్రజలు కరీంనగర్ పోలీసు కమీషనర్ - గౌష్ ఆలం





**చర్చ :- కరీంనగర్ :** నేరాల నియంత్రణ, సమాచారం అందిన వెంటనే నేరస్థలానికి చేరుకొని సత్వర సేవలందించడం కోసం కరీంనగర్ కమీషనరేట్ లో 2016 డిసెంబర్ 04 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ తరహా బ్లూ కోల్ట్స్ సేవలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ వ్యాప్తంగా అప్పటి పోలీసు కమీషనర్ అయిన వి. బి. కమలాసన్ రెడ్డి ప్రారంభించారు. ఈ విభాగం ఏర్పాటుకు ముందు ఎక్కడైనా నేరం జరిగితే , పోలీసులకు సమాచారం తెలిసి వారు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అరగంట నుండి గంట సమయం పట్టేది. ఈ సమస్యను నివారించి, ప్రజలకు అత్యవసర సమయాల్లో, క్షణాల్లో నేరాలు జరిగిన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేలా బ్లూ కోల్ట్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే ఈ సేవలు ప్రారంభించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన అనంతరం పోలీసులు అత్యవసర సమయాల్లో బాధితులను చేరుకునే సమయము దూరాన్ని బట్టి 05 నుండి 10 నిమిషాలకు తగ్గింది. ప్రస్తుతం కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు స్పందించి, సంఘటన స్థలానికి చేరుకునే సమయం సగటున 07 నిమిషాలుగా వుంది. ఈ బ్లూ కోల్ట్స్ విభాగానికి చెందిన పోలీసులు తమ విధుల్లో భాగంగా వారి వారి పరిధిల్లోని అన్ని వర్గాల ప్రజలను సమావేశపరిచి (కమ్యూనిటీ మీటింగ్స్) ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ నేరానికి గురైతే వెంటనే మొదటి గంటలోపే (గోల్డెన్ అవర్ లో) 1930 కి ఫోన్ చేసి తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసేలా చర్యలు తీసుకునే అంశాలతో పాటు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలూ , రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలూ, మహిళల భద్రత, ఒంటరిగా ప్రయాణ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా వేదికగా జరిగే మోసాలపై, నేరాల నియంత్రణ కొరకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు కమీషనరేట్ వ్యాప్తంగా పోలీసులు తీసుకుంటున్న సంస్కరణల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుంది. అంతేకాకుండా నేరాల నిరయంత్రణ మరియు ఛేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు వివరించడం, వాటి ఏర్పాటుకు కృషి చేస్తారు. అయితే గతంతో పోలిస్తే పోలీసుశాఖలో మహిళా పోలీసుల సంఖ్య క్రమంగా పెరగడం జరిగింది. అందుకుగాను మహిళా పోలీసుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకుగాను పోలీసు స్టేషన్లో నిర్వహించే విధులతోపాటూ, క్షేత్రస్థాయిలో సైతం విధులు నిర్వహించాలని ప్రస్తుత పోలీసుకమీషనర్ గౌష్ ఆలం నిర్ణయించారు. అందులో భాగంగా గత సెప్టెంబర్ నెల 26వ తేదీ నుండి కమీషనరేట్ వ్యాప్తంగా మహిళా పోలీసులను బ్లూ కోల్ట్స్ విధుల్లో వినియోగించే కార్యక్రమాన్ని సీపీ అధికారికంగా ప్రారంభించారు. అయితే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవని, అన్నీ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, పురుష పోలీసులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. పాయింట్ బుక్ చెకింగ్స్ , రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ఆరాతీయడం, విలేజ్ పోలీసు అధికారిణిగా రాణించడం, గ్రామ పంచాయితీల వద్ద మరియు పబ్లిక్ ప్లేసుల్లో పోలీసుల ద్వారా పొందే సేవలను గోడపత్రికలు అతికించి స్థానిక ప్రజలకు తెలియజేయడం చేస్తున్నారని సీపీ తెలిపారు.

### సీపీఆర్ విధానం పై శిక్షణ:

ఇటీవల వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుకు గురై మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు నిత్యం చూస్తూనే వున్నాము. అది దృష్టిలో ఉంచుకుని కమీషనరేట్ లో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరికీ గత నెల సెప్టెంబర్ 26వ తేదీన డి. ఎం. హెచ్ . ఓ. ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల సమక్షంలో కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు అకస్మాత్తుగా గుండెపోటు సంభవించిన వ్యక్తికి ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్ నిర్వహించే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించామని సీపీ గౌష్ ఆలం తెలిపారు. అయితే క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు పూర్తి స్థాయిలో సుశిక్షితులుగా తీర్చిదిద్ది విధుల్లో చేర్చామని సీపీ తెలిపారు. అటువంటి సంఘటన ఎదురైతే బాధితులకు సీపీఆర్ నిర్వహించి ప్రాణాలను కాపాడే నైపుణ్యం వారికీ ఉందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు. రానున్న రోజుల్లో కమీషనరేట్ ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యం పూర్తి చేయాలి

- అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం





**చర్చ:- కరీంనగర్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గ్రేడింగ్ పూర్తయిన ఇళ్లను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఇళ్ల నిర్మాణాల దశల ప్రకారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయాలన్నారు. సాంకేతిక సమస్యలేవైనా ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ సమావేశం లో తహసీల్దార్లు టి.నరేందర్ గన్నేరువరం, ఎంఏ ఫారుఖ్ (ఇల్లంతకుంట), కె.శ్రీకాంత్ (బెజ్జంకి), ఎంపీడీలు వరలక్ష్మి, ఎన్.ఆర్.మల్హోత్ర, ఏ.శ్రీనివాస్, కె.ప్రవీణ్, వై.శశికళ, మానకొండూర్, శంకరపట్నం మండలాల డెప్యూటీ తహసీల్దార్లు ఎం.సమ్మయ్య, కె.పార్థసారథి, గృహనిర్మాణ సంస్థ సిద్దిపేట జిల్లా పీడీ టి.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈలు శంకర్, కె.ముజాఫర ుద్దీన్,ఎం. రవళి,పి.శ్రీజా, డి.మహేశ్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపర్చిన సింగరేణి కళాశాల విద్యార్థిని

- అభినందించిన కళాశాల యాజమాన్యం



**చర్చ, కొత్తగూడెం:** తెలంగాణ శాఖ గో సేవా విభాగం వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో 'గోవుల' అంశంపై ఇటీవల పరీక్షలు నిర్వహించారు. గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలలో నిర్వహించిన పోటీలలో ఎంపికైన 1871 మందికి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించగా, రాష్ట్రస్థాయిలో స్థానిక సింగరేణి కాలరీస్ ఉమెన్స్ కళాశాలలో బీఎస్సీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న జితక తనిష్కకు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం తనిష్కను స్థానిక సింగరేణి మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించి నగదు పురస్కారం, చెక్కును అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శారద మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపర్చడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,11,890 మంది ఈ పోటీలలో పాల్గొనగా తనిష్క రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం గోవుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గో సేవా ప్రముఖ కొలిశెట్టి ఏకస్వామి, నగర కార్యవాహ మదన్‌రెడ్డి, గో సేవ ప్రముఖ్ వెంకట్, గో సేవ కన్వీనర్ అమిరిశెట్టి నాగేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు దేవిక, సి. హెచ్. శారద, శైలజ, జి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల ఇబ్బందులు పట్టించుకోవాలి కేంద్రమంత్రి బండి సంజయ్



**చర్చ:- హుస్నాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ రైతుల ఇబ్బందులను పట్టించుకోవాలని పత్తి పంట పండించిన రైతులు పత్తి అమ్ముకోవాలంటే సీసీఐ కి సంబంధించి మద్దతు ధర8.100/- పొందాలంటే కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి ఇట్టి యాపు లో రైతుకు సంబంధించి 24 అంశాలు పొందపరచాలి రైతు పత్తిని అమ్ముకునేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలకు వెళ్లినప్పుడు తేమశాతం నిబంధనల కంటే ఎక్కువగా ఉంటే ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి నెలకొంది గతంలో పత్తిని ఎకరానికి 12 క్వింటాలు కొనుగోలు చేస్తే ఇప్పుడు ఏడు క్వింటాలకు తగ్గించారు మోడీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులు కనబడుతున్నాయి అని పలువురు రైతులు వాపోవడం జరిగింది ప్రైవేట్ మద్దతు ధర కంటే తక్కువగా 2. వేల రూపాయలకు కొనుగోలు చేయడంతో అరుకాలం కష్టపడి పండించిన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనబడుతుంది ఇప్పటికే అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు మోడీ ప్రభుత్వం ఒక్క ఎకరంకు 12 క్వింటాలు అమ్ముకునే విధంగా రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్న కపాస్ కిసాన్ యాప్ ను రద్దుచేసి రైతులు సులభంగా అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన రైతుల పక్షాన నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరడం జరిగింది ఇందులో భాగంగా రైతులు ఐలయ్య అంజవ్వ బాలయ్య ఎల్లయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష




**చర్చ, కొత్తగూడెం లీగల్:** పోలీస్ స్టేషన్‌పై దాడి, హత్యాయత్నం కేసులో వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె. కిరణ్ కుమార్ శుక్రవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే... పాల్వంచ పట్టణం ఇందిరాకాలనీకి చెందిన కళానిధి ప్రేమ్‌సింగ్ అనే వ్యక్తి 2021 నవంబరు 26న అర్ధరాత్రి పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లోకి ప్రవేశించి, ఫర్నీచర్‌ను ధ్వంసం చేయడంతోపాటు విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ హరిబాబు, కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్‌లపై కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అప్పటి ఎస్సై జె. ప్రవీణ్‌కు దర్యాప్తు చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. 8 మంది సాక్షులను విచారించిన అనంతరం కళానిధి ప్రేమ్ సింగ్‌పై నేరం రుజువు కావడంతో 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారను. ప్రాసిక్యూషన్‌ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, డ్యూటీ ఆఫీసర్, పిసి జరుపుల రవిలు సహకరించారు.

## బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృత ప్రచారం చేయండి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు . స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని, ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు.
బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ టీం సభ్యులు మాన్సింగ్, జ్యోతి, మోహన్ ,మౌనిక తదితరులు పాల్గొన్నారు

# బాలల దినోత్సవం సందర్భంగా

- పారిజాతం మొక్క నాటిన ప్రకృతి ప్రేమికులు, చిన్నారులు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం పట్టణం రామవరం క్లబ్ ఏరియాలో హరిత కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, మన్ కీ బాత్, సింగరేణియన్ కే. ఎన్. రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకృతి హారిత దీక్షకురాలు నైనిక రజువా, ప్రత్యేక వేషధారణలో పాల్గొన్న చిన్నారులు ఆర్యన్, అదన్ సామ్యూన్, అనన్య, వైశాలి, శాన్వి, జాను, చిన్నిలతో కలిసి పారిజాతం మొక్కను నాటారు. 1964 రోజులుగా ప్రతీరోజు ఒక మొక్క నాటుతున్నానని ఈ సంధర్భంగా రాజశేఖర్ తెలిపారు. చిన్నారుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత

- గిరిజనుల జీవనోపాధి అభివృద్ధితోనే అటవీ రక్షణ సాధ్యం
- జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్






చర్చ, కొత్తగూడెం:అటవీ భూముల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని, ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని చెప్పారు. జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు, వారి జనాభా, అవసరమైన సౌకర్యాలపై పూర్తి నివేదికలను సిద్ధం చేసి, ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు. ఇప్పటికే నరికిన పోడు ప్రదేశాల్లో వెంటనే వెదురు మొక్కలు నాటాలని సూచించారు. జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్ప చెట్ల సర్వే నిర్వహించి, రాబోయే సీజన్‌లో ఒక్క ఇప్పపువ్వు కూడా వృథా కాకుండా నెట్‌లతో సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యమైన ఇప్పపువ్వుకు కిలోకు రూ.2 వేల వరకు ధర లభిస్తుందని, తుమ్మజిగురు, శంకుపుష్పం వంటి విలువైన అటవీ ఉత్పత్తులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తికోయ యువతకు ఫర్నిచర్ తయారీ రంగంలో అవకాశాలు ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా శాఖలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో విస్తారమైన అటవీ భూభాగం ఉన్నందున, అటవీ చట్టాలను అనుసరిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల చెరువు, కిన్నెరసాని, ఇల్లందు, రథం గుట్ట వంటి ప్రాంతాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని, ముక్కోటి ఏకాదశి నాటికి ఐదు ట్రెక్కింగ్ మార్గాలను గుర్తించాలని ఆదేశించారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు అటవీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అటవీశాఖ వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అటవీ అనుమతులు, పెండింగ్ పనులు, అటవీ సంరక్షణ చర్యల పురోగతిపై సమీక్షించారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అటవీ సంరక్షణ కోసం శాఖ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోడు ప్రదేశాలను గుర్తించి అక్కడ పునర్వనీకరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ అటవీ భూముల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోడు నరికే సంఘటనలను త్వరితగతిన గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అటవీ చట్టాల అమలులో ఇతర శాఖలతో సమన్వయం మరింత బలపడేలా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు

# "నీల్ బత్తె సన్నాట" సినిమాను చిన్నారులు ఆదర్శంగా తీసుకోండి..

- ప్రేరణగా నిలుస్తుంది..
- పనిమనిషి తన కూతురిని
- ఐఏఎస్ చదివిస్తుంది..
- పనిమనిషి కూతురు పనిమనిషి
- కాదని నిరూపించింది..
- కలలు కనండి..కష్టపడండి..
- వాటిని సహకారం చేసుకోండి..
- చిన్నప్పటి నుంచి
- మంచి సంస్కారం అలవర్చుకోవాలి..
- తల్లిదండ్రులు ఉపాధ్యాయుల
- నమ్మకాన్ని నిలబెట్టాలి..
- విద్యార్థులకు నిరంతరం పరీక్షే.. వాటిని అధిగమిస్తూ ముందుకెళ్లాలి..
- చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





చర్చ :- కరీంనగర్ :"నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను చిన్నారులు ఆదర్శంగా తీసుకొని లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు నిచ్చారు. ఈ సినిమాలో ముఖ్య ఉద్దేశం ఏంటంటే అందులో తల్లి పాత్రలో ఒక పనిమనిషి ఉంటుందని ఆమె కష్టపడుతూ తన కూతుర్ని ఐఏఎస్ వరకు చదివిస్తుందన్నారు. సహజంగా డాక్టర్ కూతురు డాక్టరు ఇంజనీరు కూతురు ఇంజనీరుగా అవుతుంటారని పనిమనిషి కూతురు ఐఏఎస్ వరకు చదివించడం అద్భుతమనీ, లక్ష్య సాధనకు ఈ సినిమా ప్రేరణగా నిలుస్తుందన్నారు. శుక్రవారం కరీంనగర్ ఫిలిం భవన్ లో ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను కేజీబీవీ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రదర్శిస్తున్నామని దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆ సినిమాలో కూతుర్ని చదివించేందుకు ఒక తల్లి పడ్డ కష్టం అంతా ఇంత కాదన్నారు. చదువు రాని తల్లి తన కూతురితో పదో తరగతి వరకు చదువుతుందన్నారు. ఈ సినిమాను విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ చూడాలని కోరారు. చిన్నారులు తల్లిదండ్రుల కష్టం విలువ తెలుసుకోండి.. కలలు కనండి..కష్టపడండి.. వాటిని సహకారం చేసుకోండి.. జీవితంలో ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నప్పటినుంచి విద్యార్థులు మంచి సంస్కారం అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి పొజిషన్లో ఉండాలనీ కోరుకుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నప్పటినుంచే లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం పరీక్ష ఉంటుందని వాటిని అధిగమించుకుంటూ ముందుకెళ్లాలని పేర్కొన్నారు. చిన్నారులు జీవితాన్ని ఎంజాయ్ చేయాలని చెడు అంశాలను పట్టించుకోకుండా మంచి ఆలోచనలు చేస్తూ మంచిని ఆస్వాదిస్తూ చదువుకోవాలన్నారు. చిన్న వయసులోనే లక్ష్యాన్ని సాధించి దాన్ని నెరవేర్చేందుకు క్రమశిక్షణతో ముందుకెళ్లాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల ఎదుగుదల కోసం నిరంతరం కష్టపడుతుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. సమాజంలో మంచి సంస్కారమంతమైన పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ప్రతిరోజు కష్టపడుతూ చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు వివిధ రకాల సినిమాలను ప్రదర్శించనున్నారు. అంతకుముందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆలపించిన చిన్నారి పిచ్చుక వీడియో ప్రదర్శనతో పాటు పంచతంత్ర బాలల చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో భగవతి స్కూల్ విద్యార్థులు ఈ చిత్రాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, అడ్వైజర్ వరాల మహేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ గౌతమ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముజఫర్ భగవతి విద్యాసంస్థల చైర్మన్ రమణారావు, అన్నవరం దేవేందర్, కందుకూరి అంజయ్య, వెంకటేశం, దశరథం, సురేష్, చెన్న అనిల్ కుమార్, పి ఎస్. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి..

- ధ్యాస అంతా చదువుపైనే కేంద్రీకరించాలి..
- అనవసర విషయాలను పట్టించుకోవద్దు..
- బాలల దినోత్సవ వేడుకల్లో
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






చర్చ :- కరీంనగర్ :విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బాల బాలికలు నిత్యం చదువుపైనే ధ్యాస పెట్టాలనీ, అనవసర విషయాలను పట్టించుకోవద్దనీ సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఇంట్రెస్ట్ చూపాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని సాధించేవరకు పట్టుదలతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ చిన్నారులు ఎంజాయ్ చేస్తూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని మమ్ము చేయకుండా మంచి పేరు తీసుకురావాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.
ఈ వేడుకల్లో బాలభవన్ బాలసాధనం కేజీబీవీ సంక్షేమ ట్రస్ట్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కలెక్టర్, పోలీస్ కమిషనర్, జడ్జ్, టీచరు, రైతు, డాక్టరు, అడ్వకేట్ వృత్తి నిర్వహించి ప్రజలకు వారు ఏ విధంగా సేవలందిస్తారో అవగాహన కల్పించారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా సంక్షేమ అధికారి సబిత సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి జెసిబిఓ కృపారాణి డి సి పి ఓ పర్వీన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ సిడిపివోలు పలువురు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ప్రారంభమైన జిల్లా అథ్లెటిక్స్ పోటీలు




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాసకాలనీ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో శుక్రవారం బాలికల అథ్లెటిక్స్ పోటీలు ఎంతో ఉల్లాసంగా ప్రారం భమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్మిత అథ్లెటిక్స్ అకాడమీ, ఖేలో ఇండియా అస్మిత లీగ్ ముఖ్యమైన కార్యక్రమం ద్వారా యువ బాలికలను క్రీడరంగంలోకి తీసుకురావడానికి ప్రోత్సహించడానికి, సాధికారత కల్పించడానికి, అథ్లెటిక్స్, ఇతర క్రీడల్లో క్రీడ నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో బాలికలను ఈ లీగ్ ద్వారా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అస్మిత లీగ్ అథ్లెటిక్స్ అకాడమీ ఖేలో ఇండియా కార్యక్రమం చేపట్టిందన్నారు. పరుగు పందెం 600 మీటర్లు, హైజంప్, షాట్ పుట్‌లో విజయం సాధించిన బాలికలకు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె.మహిధర్‌లు సర్టిఫికెట్స్, మెడల్స్‌ను అందించారు. ప్రతిభ చూపించిన బాలికలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్యాంపులకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనగాల అనంత రాములు, జిల్లా అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, పీడీలు, పీటీలు, క్రీడాకారిణిలు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే... రేపటి భారత భవిష్యత్తు

- కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ





చర్చ, కొత్తగూడెం:భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకి చిన్నారులంటే ఎంతో ప్రేమ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపు కుంటున్నమని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి లక్కినేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అంతా నేటి చిన్నారుల చేతుల్లోనే ఉందని, వారికి మంచి విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. బాలలు తమ హక్కులను తెలుసుకోవాలని, అదే సమయంలో మంచి పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. ముఖ్యంగా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి అందరు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, ప్రధానోపాధ్యాయురాలు నీరజ, అడ్వకేట్ మారపాక రమేష్, పారా లీగల్ వాలంటీర్ బి.రాజమణి, ఉపాధ్యాయులు దస్తగిరి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలి




చర్చ, పాల్వంచ:గ్యాస్ స్టౌను వాడే సందర్భంలో కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని హెచ్‌పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మి నారాయణ అన్నార. శుక్రవారం స్థానిక నవభారత్ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులకు పౌరసరఫరాల సంస్థ, నవభారత్ హెచ్‌పి ఆధ్వర్యంలో గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్యాస్ సిలెండర్ స్టౌ నుండి గ్యాస్ లీక్ అయితే మరమ్మతులు చేసుకోవాలని, రబ్బర్ ట్యూబ్‌లను కాకుండా ఐఎస్‌ఐ మార్క్ కలిగిన ట్యూబ్‌లనే వాడాలని కోరారు. గ్యాస్‌ను వృథా చేయవద్దని, వంట పూర్తయిన వెంటనే గ్యాస్‌ను ఆఫ్ చేయాలని, గ్యాస్ లీక్ అయితే ఆ సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించరాదని సూచించారు. ఆథరైజ్డ్ డీలర్ల నుండి మాత్రమే గ్యాస్ గొనుగోలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మైథిలి, పీడి స్వరూప, మానస, జ్యోతి, పావని, నరేష్, మెకానిక్ ప్రకాశ్, డెలివరీ బాయ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.?

## పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి వరం




చర్చ :-కరీంనగర్ :మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్క వ్వంపల్లి నిరుపేదలను ఆదుకునేందుకే కళ్యా ణలక్ష్మి,షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నదని మానకొండూర్ నే ఉద్దేశంతోనే కళ్యాణలక్ష్మి కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 70 మందికి కళా ణలక్ష్మి,షాదీముబారక్, 35 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లు వరంలాంటివన్నారు. ఆడ బిడ్డల పెళ్లిళ్లు భారంగా మారిన పరిస్థితుల్లో ఈ పథకాల ద్వారా అందించే సాయం వారి ఎంతో మేలుచేకూరుస్తుందన్నారు.అలాగే ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న వారికి చేయూతనిందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు. ఆయా వర్గాల వారికి అందించే ప్రభుత్వ పథకాల వినియోగించుకోవడం ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో మానకొండూర్ తహసీల్దార్, డెప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య,ఎంపీడీవో వరలక్ష్మి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, ఆర్.తిరుపతి, తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, బోళ్ల మురళీధర్, కనకం కుమార్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, రాకేష్, సహదేవ్, దూలం దేవేంద్ర, రొంటాల లక్ష్మారెడ్డి, గొల్లెన కొమురయ్య,సాయిరి దేవయ్య, శ్రీనివాస్ గౌడ్, చెలికాని సదయ్య, మీస సత్యనారాయణ, వరహాల చారి, బుర్ర శ్రీకాంత్, ఎన్.బాపురావు, గుజ్జె ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

- సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి




చర్చ, సత్తుపల్లి:హైదరాబాదులో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత స్థాయి ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని, గ్రామ గ్రామాన ఐద్వా జండా ఆవిష్కరణ చేసి విస్తృత ప్రచారం చేయాలని ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి పిలుపునిచ్చారు. స్థానిక రావి వీర వెంకయ్య భవన్‌లో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం చెరుకు రత్నకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కృష్ణవేణి మాట్లాడుతూ రోజురోజుకు మహిళలపై హింస, దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. దీనికి కారణమైన మద్యం, మాదక ద్రవ్యాలను ప్రభుత్వం అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రయోజనాలు కలిగే విధంగా ఉచిత బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.

మహిళలకు ఇస్తామన్న రూ.2,500 వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణ, సహాయ కార్యదర్శి జాజిరి జ్యోతి, మిట్టపల్లి నాగమణి, రాణి రుద్రమ్మ దేవి, పెరసాని లలిత, భూలక్ష్మి, కరిష్మా, ప్రభావతి, కే.వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ



చర్చ, సత్తుపల్లి:స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత పథకం 2025కు గాను సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండల రైతులకు 50 శాతం సబ్సిడీపై తెలంగాణ సోనా ఆర్ఎన్ఆర్ 15048 వరి విత్తన రకం పంపిణీ చేశారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరిల చేతులమీదుగా వీటిని రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టబడిన ఈ పథకమును రైతులు సద్వినియోగ పరుచుకోవలసిందిగా కోరినారు. పెనుబల్లి మండలానికి 30 క్వింటాళ్లు, సత్తుపల్లి మండలానికి 60 క్వింటాళ్లు, వేంసూరు మండలానికి 60 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ వేణు, కీసర చంద్రశేఖర్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, సత్తుపల్లి డివిజన్‌లోని ఐదు మండలాల వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



చర్చ, సత్తుపల్లి:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల ఓట్లు అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్ట దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం



చర్చ, వైరా:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం పట్ల వైరా మండలం తాటిపూడికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు జవ్వాజి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తోపాటు రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులను గుర్తించి సముచిత స్థానం ఇచ్చినందుకు మాట నిలబెట్టుకున్న జూబ్లీహిల్స్ ఓటర్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా యాదవ సంఘం తరఫున నవీన్ యాదవ్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు?


## ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలు

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు



చర్చ, వైరా:అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ నందు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిచినందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విజయమని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, సానుభూతిపరులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనకు పట్టం కట్టి వారికి మరింత బలం చేకూర్చాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తుంబూరు కుటుంబాన్ని పరామర్శించిన దయానంద్



చర్చ, సత్తుపల్లి:రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమీప బంధువు, నారాయణపురం గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంబూరు ఉమామహేశ్వర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్ శుక్రవారం నారాయణ పురం గ్రామంలోని మృతిని నివాసానికి చేరుకొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం

- ఐటీడీఏ పీవో రాహుల్





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ప్రభుత్వ పాఠశాలలపై చిన్న చూపు చూడరాదని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పృధ్విరాజ్‌నగర్ ట్రైబల్ వెల్ఫేర్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను పీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యార్జన సామర్థ్యాలు, ఉద్దీపకం%-%2 కార్యక్రమం అమలు, విద్యార్థుల ప్రతిభను పీవో ప్రత్యక్షంగా పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల ప్రగతి, సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులు గైర్హాజరు కాకుండా ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. డిసెంబర్ నెలలో ప్రథమ్ ఎన్‌జీవో వారితో ఉద్దీపకం%-%2 ఫైనల్ టెస్ట్ నిర్వహించి అట్టి రిజల్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించనున్నామని చెప్పారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని చాచా నెహ్రూ, మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, రుద్రమదేవి, సుభాష్ చంద్రబోస్ , అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, సరస్వతి దేవి వంటి ప్రముఖుల వేషధారణలో పాల్గొన్న విద్యార్థులను పీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యు డీడీ అశోక్, దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, ఏహెచ్ఎస్ సర్వారం ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఏహెచ్ఎస్ సర్వారం ఎస్‌సిఆర్‌పి బి.రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు శారద, ఉష, టీడబ్ల్యు యుపిఎస్ పృథ్విరాజ్ నగర్ ఉపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అనసూయ, రమేష్, కౌసల్య, జయదేవ్, సురేష్, నాగేంద్రమ్మ, శ్యామల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలభారతి విద్యాలయంలో వైభవంగా బాలల దినోత్సవం





చర్చ, సత్తుపల్లి:తల్లాడ పట్టణంలోని బాల భారతి విద్యాలయంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం చిన్నారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు పండ్లు, దేవుళ్ళు, సామాజిక మాధ్యమాలు, మొదలైన విచిత్ర వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, కల్పికలను ప్రదర్శించారు. దీనిలో భాగంగా చరవాణిని వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ తెలిపిన కల్పిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పిల్లలు సృజనాత్మకతను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ తో ఇక కాంగ్రెస్ కు తిరుగులేదు

- అభివృద్ధికి డోకా లేదు..
- ఇక నుంచి ఎన్నిక ఏదైనా
- కాంగ్రెస్ దే గెలుపు.
- స్థానిక ఎన్నికల్లోను
- జూబ్లీహిల్స్ ఫలితమే పునరావృతం .
- జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డా..
- సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసంతోనే ప్రజలు పట్టంకట్టారు..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..
- ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన నవీన్ యాదవ్ కు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల..
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ సాధించడంతో ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ కు తిరుగులేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్తారని తెలిపారు.



కరీంనగర్ :శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని అక్కడి ప్రజలు నిరూపించారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 25 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ కు రాజేందర్ రావు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సింపతి ఏమాత్రం పని చేయలేదని ప్రజలు ఆదరించలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం రికార్డు అని రాజేంద్రరావు అన్నారు.నవీన్ యాదవ్ అతని తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు విష ప్రచారం చేశారనీ, వాటిని జూబ్లీహిల్స్ ప్రజలు తిప్పి కొట్టారని బీఆర్ఎస్ నేతలకు తగిన గుణపాఠం చెప్పారని మండిపడ్డారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరికి రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి జూబ్లీహిల్స్ లో అన్ని వర్గాల ప్రజలు మైనార్టీలు సినీ పరిశ్రమకు చెందిన వారు ప్రతి ఒక్కరు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక రాబోయే రోజుల్లో మరింత రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తారని రాజేందర్ రావు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ ఫలితాలు పునరావృతం అవుతాయనీ, ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని రాష్ట్రంలో తిరుగు లేదని రాజేంద్రరావు పేర్కొన్నారు.

## ఐర్యాంగిగ్ పాల్పడితే చర్యలు తప్పవు

- రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా




చర్చ ,గోదావరిఖని:ర్యాగింగ్ చట్ట వ్యతిరేకమని,అలాంటి విష సంస్కృతి కి పాల్పడితే కటిన చర్యలు తప్పవని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని... జూనియర్ల పట్ల సీనియర్లు సోదర భావంతో మెలగాలని మెడికోలకు సూచించారు.శుక్రవారం గోదావరిఖని సింగరేణి మెడికల్ కళాశాల(సిమ్స్)లో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని తోటి విద్యార్థులతో సోదర భావంతో మెలగాలని, సీనియర్లు, జూనియర్లు అనే బేదం లేకుండా కలిసిమెలిసి ఉండాలన్నారు. సీనియర్లు ఒకప్పుడు జూనియర్లమనే అనే విషయం మరచిపోవద్దన్నారు.తోటి విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడి,తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.ఎంతో కష్టపడి చదివి మెడికల్ సీటు సంపాదించి కేసులు నమోదై జైలుకు వెలితే తల్లిదండ్రులు ఎంత బాదపడుతారో గుర్తు పెట్టుకోవాలన్నారు.ర్యాగింగ్ భూతాన్ని కళాశాల నుంచి తరిమి వేయాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే సంబందిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి నాగేంద్ర గౌడ్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సునీత, , ఎస్సై అనూష, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఇన్చార్జి ఎస్ ఐ లావణ్య, షీ టీమ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.





# సైలెంట్ కిల్లర్ డయాబెటిస్

- అన్ని రకాల వ్యాధులకు మూలంగా షుగర్
- జీవనశైలి మార్పుతోనే ఆరోగ్యం
- కరీంనగర్ మెడికవర్ వైద్యుల వెల్లడి



చర్చ,గోదావరిఖని:డయాబెటిస్ మిగతా వ్యాధులలాగా కాకుండా ఇది సైలెంట్ కిల్లర్ గా తయారవుతుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి అన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డయాబెటిస్ రావడానికి కేవలం మన నిర్లక్ష్యమే కారణమన్నారు. మనిషి ప్రతిరోజు తినడంపై ఉన్న శ్రద్దను వ్యాయామం చేయడంపై పెట్టడం లేదని తెలిపారు. దీని కారణంగానే 100 ఏళ్ల ఆయుష్షు 60 ఏళ్లకు తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే చాల ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లకు, కిడ్నీ వ్యాధులకు డయాబెటిసే మూలంగా మారిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే ప్రతి 3-4 నెలలకోసారి డయాబెటిస్ చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మదుమేహం బారత్‌లో అత్యంత ప్రమాదకంగా మారిందని, ప్రతి ఆరుగురిలో ఒకరికి డయాబెటిస్ ఉంటుందన్నారు. వీరితో పాటు ప్రీ డయాబెటిస్ బాధితులు కూడా ఉన్నారని తెలిపారు. ఇటీవల ప్రజల్లో డయాబెటిస్ పై అవగాహన పెరిగిందని.. దానికి రెండింతలు అపోహలు కూడా పెరిగాయన్నారు. తినడం దగ్గర నుంచి ట్రీట్‌మెంట్ వరకు చాలా మందికి అనుమానాలు ఉన్నప్పటికీ నివృత్తి చేసుకోవడం లేదన్నారు. ప్రీ డయాబెటిస్ ఉన్న వారికి వారి ఆరోగ్యం వారి చేతిలోనే ఉంటుందని తెలిపారు. ఏది తిన్నా తక్కువగా తినాలి... కొద్ది కొద్దిగా ఎక్కవ సార్లు తినాలి... వారంలో ఐదు రోజులు వ్యాయామం తప్పని సరిగా చేయడం అలవాటుచేసు కోవాల న్నారు. 30-35 వయస్సు వచ్చాక తప్పనిసరిగా పరీక్షలు చేసుకోవాలనిసూచించారు. షుగర్ నియంత్రణలో లేకపోతే గుండె జబ్బులు, కిడ్నీల వైఫల్యం, చూపు తగ్గడం, నరాల బలహీనత వంటి అనే సమస్యలు తలెత్తుతాయన్నారు. ఒక్కోసారి షుగర్ వల్ల పేషెంట్ కోమాలోకి కూడా వెళ్లే పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఒక సారి కిడ్నీ పాడైతే జీవితాంతం డయాలసిస్‌కు వెళ్లాల్సివస్తుందని వెల్లడించారు. ఇక కొంత మందికి పుట్టుకతోనే ఇన్సూలిన్ లోపం కారణంగా డయాబెటిస్ వస్తుందని తెలిపారు. డయాబెటిస్ బారినపడకుండా ఉండాలంటే ఒత్తిడిని తగ్గించుకొవడంతో పాటు జీవన శైలిలో మార్పులతోనే సాధ్యపడుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, రమేశ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య ఆత్మహత్య భర్తపై కేసు నమోదు




చర్చ, సత్తుపల్లి:అదనపు కట్నం కోసం భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై శుక్రవారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై డి.హరిత తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన బండి శ్రీనివాసరావు తన భార్య నాగమణిని అదనపు కట్నం కోసం వేధింపులకు గుస్తుండేవాడు. తరచూ భర్త వేధింపులు తాళలేక నాగమణి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు బండి శ్రీనివాసరావు, అత్త బండి తిరుపమ్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నికలి



చర్చ,వైరా :ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ న్యూ గ్లోరియస్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ నూతన కమిటీ ఎన్నిక ఈ శుక్రవారం హనుమాన్ బజార్ లోని పాస్టర్ జాషువా చర్చి నందు ఏకగ్రీవంగా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది, నూతన ప్రెసిడెంట్ పి ఏసుదాసు, సెక్రటరీ ఎస్ వర్ధన్ బాబు, ట్రెజరర్ కె చినబాబు, జైసన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాషువా గౌరవ సలహాదారు పి నిరీక్షణ కుమార్, బి సురేష్, మోదుగు జాన్, డి సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాస్టర్స్ మరియు సువార్తికులు పాల్గొన్నారు.

# బీహార్ ఓటర్ల ది చారిత్రక తీర్పు

- రాహుల్ గాంధీకి చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారు...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....





చర్చ :- కరీంనగర్ :బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు చేపట్టారు . ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేసి బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూబీహార్ ఎన్నికలలో ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలకు, మంచి పాలనకు, ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఆకర్షితులై స్పష్టమైన మద్దతు ఇచ్చారని , ఆ మద్దతు బీహార్ ఎన్నికల్లో స్పష్టంగా కనబడిందన్నారు. బీహార్ ఓటర్లది చారిత్రక తీర్పు ఇచ్చిన ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత బీహార్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి విష ప్రచారం చేసిన ప్రజలు తిరస్కరించారన్నారు. ముఖ్యంగా ఓట్ చోరీ అంశంతో అలజడి సృష్టించడానికి విశ్వ ప్రయత్నం చేశారని విమర్శించారు. ముఖ్యంగా బిజెపిని టార్గెట్ చేస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన అనేక పనికిమాలిన కార్యక్రమాలకు ప్రజలు చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారన్నారు. మోదీ 'సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్' సిద్ధాంతం దేశ ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. "దేశాన్ని శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ చేస్తున్న కృషికి బ్రహ్మరథం పట్టారన్నారు. ఈ ఫలితం దేశ వ్యాప్తంగా మరోసారి ఎన్డీఏ పట్ల నమ్మకాన్ని బలపరుస్తోంది." అని తెలియజేసిందన్నారు... ఈ చారిత్రక విజయం ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి కి మరింత బలాన్ని ఇచ్చిందని , భవిష్యత్తులో జరిగే ఎన్నికలైనా ఎన్డీఏ కీలక ప్రభావాన్ని చూపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మండల అధ్యక్షులు తూర్పాటి రాజు రాముల కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తుముల శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు నల్ల సుమన్ యాంసాని శశిధర్ శశిధర్ తిప్పపతిని రాజు అంకతి వాసు సబ్బని రమేష్ గంట సంపత్ మోతే తిరుపతి కొడిమ్యాల పవన్ భాస్కర్ యాదవ్ మధిర రమేష్ క్యాస వెంకటేష్ దేవేంద్ర ఆవుల సదయ్య గుల్ల అనిల్ మునిగంటి నాగరాజ్ గుడిపాటి కొండల్ రెడ్డి పారుపల్లి కొండల్ రెడ్డి మోడెపు వినయ్ ముప్పు మహేష్ చైతన్య రెడ్డి ప్రవీణ్ రెడ్డి దేవగౌడ కాశిట్టి కుమార్ కొన్ని ప్రవీణ్ ముసం వెంకటేశ్వర్లు తాళ్లపల్లి హరీష్ విక్రమ్ పూర్ణం చందర్ బోరగాల అజయ్ గుడిపాటి కొండాల్ రెడ్డి తూర్పాటి రాజశేఖర్ భూతం సాయిరాం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# గంజాయి ముఠా గుట్టు రట్టు

- గంజాయి అమ్ముతున్నా ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు



చర్చ :- కరీంనగర్ :వివరాల్లోకి వెళ్ళితే ఈ రోజు అనగా తేదీ:- 14 - 11 -2025 రోజున ఏ. నిరంజన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ పి. యస్. గారి ఆదేశానుసారం ఏ. లక్ష్మా రెడ్డి , యస్. ఐ గారు తన కానిస్టేబుల్ మరియు మహిళ సిబ్బంది తో యుక్తముగా గుంటూరుపల్లి , బొమ్మకల్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల చరణ్ తండ్రి రాజు, గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి లోకేష్ తండ్రి శ్రీనివాస్ మరియు మైనర్ బాలుడు కలిసి గంజాయితో తమ యమహా మోటార్ సైకిల్ పై వస్తూ పోలీస్ వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని చూడగా వారి మోటార్ సైకిల్ పై ఉన్న కవర్లో గంజాయి లభించింది. ఆ తరువాత విచారణ చేయగా పై ముగ్గురు వ్యక్తులు పరిచయస్తులు మరియు స్నేహితులు. చదువులు మధ్యలోనే మానివేసి జల్సాలకు అలవాటుపడి, అదే క్రమములో వారి అవసరాలను తీర్చుకొనుటకు గంజాయి ని మరో వ్యక్తి నుండి కొనుకొని వచ్చి కరీంనగర్ లోని చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో అమ్ముతూ గత కొంత లాభాలు పొందుతున్నారు. ఇదే క్రమములో ముగ్గురు వ్యక్తులు మరో వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి కొంత అధిక లాభాలకు అమ్మినారు. మరికొంత ఈ రోజు అమ్ముటకు వెళుతుండగా పోలీస్ వారు పట్టుకోవడం జరిగింది. వారి వద్ద నుండి గంజాయి 260 గ్రాములు , ఒక యమహా మోటార్ సైకిల్ , కొంత నగదు మరియు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోనైనది. ఈ సందర్భముగా ఏ. నిరంజన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ గారు మాట్లాడుతూ యువత చెడు అలవాటులకు బానిసలూ కావద్దని , జీవితాలను నష్టపరుచుకోవద్దని తెలుపడం జరిగింది మరియు ఎవరైనా గంజాయి అమ్ముతూ పట్టుబడితే వారిని జైలు కు పంపడం తో పాటు, వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి, ఇంకా మారకపోతే వారిపై ఆక్ట్ కూడా పెట్టుతామని ఇన్స్పెక్టర్ గారు హేంచరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి గంగానే పట్టుకోవడంలో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మారెడ్డి గారిని కానిస్టేబుళ్లను మరియు మహిళా సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఏసిపి విజయకుమార్ గారు అభినందించడం జరిగింది.

## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు










చర్చ, పాల్వంచ:పాల్వంచ నెహ్రూనగర్‌లోని నారాయణ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు మరియు వినోద కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎజిఎమ్ రాంకీ మాట్లాడుతూ, "విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి దాగిన ప్రతిభను వెలికి తీయడం, సృజనాత్మకతను అభివృద్ధి చేయడం లక్ష్యంగా నారాయణ యాజమాన్యం నిరంతరం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోంది" అని తెలిపారు. ఆర్ఐ క్రాంతి మాట్లాడుతూ, "విద్యార్థులకు ప్రేమ, ఆదరణ, సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు మాట్లాడుతూ, "మా పాఠశాలలో చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ, విద్య మరియు విలువలతో కూడిన ఉత్తమ వాతావరణాన్ని అందించేందుకు సంకల్పబద్ధంగా ముందుకు సాగుతున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కోఆర్డినేటర్లు ప్రవీణ్ కుమార్, వినోద లక్ష్మి, నీలిమ, ఏడి రామకృష్ణ, ఈచాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, ఈకిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ఏవో వీర, పిఇటి వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైరా సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఏసీబీ దాడులు

- డాక్యుమెంట్ రైటర్ నుండి రూ.2.50 లక్షల నగదు స్వాధీనం






చర్చ బ్యూరో, ఖమ్మం: వైరా సబ్ రిజిస్టర్, ఆఫీస్ సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఖమ్మం ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. తొలుత కార్యాలయం ఆవరణలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు వారి వద్ద ఉన్న నగదుతోపాటు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా జరిగిన లావాదేవీలను తనిఖీ చేవారు. దస్తావేజులు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారనే కోణంలో విచారణ చేపట్టారు. ఓ డాక్యుమెంట్ రైటర్ వద్ద రూ.2.50 లక్షల నగదు లభించడంతో దానిని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేపట్టారు. రిజిస్టర్ ఆఫీస్‌లో పలువురు అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తనిఖీలు చేపట్టినట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. తనిఖీలు ఇంకా కొనసాగుతాయని చెప్పారు.

## ఘనంగా ఎన్టీపీసి ఆవిర్బావ వేడుకలు








చర్చ,రామగుండం: దక్షిణాది రాష్ట్రాలకు విద్యుత్ వెలుగు విరజిమ్మే రామగుండం ఎన్టీపీసీ 48వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ అడ్మిన్ బిల్డింగ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, ఎన్టీపీసీ అధికారులు పాల్గొన్నారు.ముందుగా సంస్థ జెండాను ఆవిష్కరించిన ఈడీ అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా సంస్థ లో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు 48వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. అధికారుల, ఉద్యోగుల సమిష్టి కృషితో దేశంలోని అతిపెద్ద విద్యుత్ కేంద్రంగా రూపాంతరం చెందుతుందని ఈడీ తెలిపారు. ఉత్పత్తి తో పాటు సామాజిక బాధ్యత కింద అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ సిస్టమ్స్, స్మార్ట్ గ్రిడ్లపై మరిన్ని ప్రాజెక్టులు ప్రారంభించనున్నాట్లు పేర్కొన్నారు.దేశానికి స్థిరమైన విద్యుత్ సరఫరా, పర్యావరణ పరిరక్షణకు సంస్థ కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## వైరా విద్యుత్ శాఖ డీఈగా చిన్న బాబురావు బాధ్యతల స్వీకరణ



చర్చ, వైరా:విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్‌గా వి. చిన్నబాబురావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు డీఈగా పనిచేసిన బి.శ్రీనివసరావు కొత్తగా ఏర్పడిన మధిర డివిజన్‌కు బదిలీ అయ్యారు. తన విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీఈ ఎన్.రామారావు, వైరా ఏడీఈ సుందర్ కుమార్, ఏఈఎస్ పి.సుందర్ కుమార్, పి.వెంకట సాయి, డివిజన్ అకౌంట్ స్టాఫ్ ఓఅండ్‌ఈమ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



చర్చ:- హుస్నాబాద్ :శుక్రవారం రోజు జరిగిన కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు పాఠశాల చైర్మన్ ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ ఈరోజు మా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈరోజు మన తొలి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని నెహ్రూ గారికి పిల్లలు అంటే చాలా ఇష్టమని తెలియజేశారు అదేవిధంగా ఈరోజు విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ విధులు నిర్వహించారని తెలియజేశారు అదేవిధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏ విధంగా క్లాసులు నిర్వహిస్తున్నారని పిల్లలను కంట్రోల్ చేస్తున్నారని ఈరోజు ఒకరోజు టీచర్లుగా తమ విధులు నిర్వహించిన పిల్లలందరూ తమ అనుభవాలను మాతో పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్%ఆ% ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ సెక్రటరీ%ఆ% కరస్పాండెంట్ అల్లి శైలేందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బస్టాండ్ నిర్మాణానికి సింగరేణి నుంచి 10 కోట్లు

- సిఎస్ఆర్ నిధులా లాభాల్లోంచా ప్రజల్ల





చర్చ కొత్తగూడెం: బస్టాండ్ నిర్మాణానికి సింగరేణి సంస్థ రూ.10 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ నిధులు ఎక్కడి నుంచి మంజూరు అయ్యాయని దానిపై ఇప్పుడే పట్టణంలో చర్చ మొదలైంది. సింగరేణి సంస్థ లాభాల్లోంచా..? లేకపోతే సిఎస్ఆర్ ఫండ్ నుంచా..? అన్న అనుమానాలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.మొత్తం బస్టాండ్ నిర్మాణ వ్యయం దాదాపు రూ.40 కోట్లుగా అంచనా వేయగా, అందులో భాగంగా సింగరేణి రూ.10 కోట్లు ఇవ్వడానికి ముందుకొచ్చిందని సమాచారం. అయితే ఈ నిధులు సిఎస్ఆర్ ఫండ్ నుంచి అయితే, ఆ ఫండ్ సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. కొత్తగూడెం పట్టణం బొగ్గ తవ్వకాల ప్రభావిత ప్రాంతంగా గుర్తించబడిందా అన్న అంశంపై స్పష్టత లేకపోవడం వల్ల వివాదం చెలరేగే అవకాశం ఉంది.సాధారణంగా సింగరేణి సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో వినియోగిస్తుంది. ఈ నేపథ్యంలో పట్టణంలోని బస్టాండ్ నిర్మాణానికి నిధులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో అనేది ప్రశ్నార్థకంగా మారింది.ప్రభుత్వం నిర్మించాల్సిన బస్టాండ్‌కు సింగరేణి సహకారం ఇవ్వడంపై కొందరు స్వాగతం పలుకుతుండగా, మరికొందరు ప్రభుత్వ బాధ్యతను ప్రభుతరంగ సంస్థల మీదకు నెట్టేస్తున్నారు అని విమర్శిస్తున్నారు.మరోవైపు సింగరేణి కార్మిక వర్గం మాత్రం "ఇది కార్మికుల కష్టార్జిత లాభాల్లోంచి వెళ్తున్న డబ్బు. బస్టాండ్ నిర్మాణం సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి చెందినది కాదు" అంటూ ప్రశ్నలు లేవనెత్తుతోంది

# నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు

**నర్సంపేట: 14 నవంబర్**
వరంగల్ జిల్లా,నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం 25వ మండల పూజ మహోత్సవ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ (పంచవింశతి) మండల పూజ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో దేవాలయంలో మహాగణపతి హెూమంతో మొదలైన పూజలు ఓంకార ధ్వజారోహణ గోపూజ, సుదర్శనహెూమం ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవాలయం ట్రస్ట్ చైర్మన్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్ మాట్లాడుతూ తెలంగాణలో మినీ శబరిమలైగా నర్సంపేట అయ్యప్ప దేవాలయం మారుతున్నదని పేర్కొన్నారు. శబరిమలై తలపించే విధంగా 3 కోట్ల నిధుల దాతల సహకారంతో దేవాలయం అభివృద్ధి సుదరీకృతం అవుతున్నదని తెలిపారు.దీక్ష సమయంలో ఇరుముడి సమర్పించే భక్తులకు ప్రత్యేక వసతుల ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు.2000 లో ప్రతిష్ఠించిన దేవాలయం నేడు సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకలు ప్రారంభం కావడం ఈ ప్రాంతానికి మరింత భక్తిభావం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. శబరిమలైలో



జరిగే విధంగా నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో శాస్త్రోత్తంగా పూజల నిర్వహణ జరుగుతున్నదని వివరించారు.దేవాలయంలో సుబ్రమణ్య స్వామి షష్టి పూజలు నిర్వహణ ఉంటుందని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతీ నెల ఉత్తర నక్షత్రం నాడు పడిపూజ కార్యక్రమం నిర్వహణ జరుగుతున్నదని వారు తెలిపారు.మండల పూజల ప్రారంభం నుండి మొదలై ఈ నెల 15 ఉత్తర నక్షత్ర పడిపూజ, 22 న పుష్పాభిషేకం, పడిపూజ, డిసెంబర్ 1,2,4,6 తేదీలలో దేవాలయ స్థల, ఇతర దాతలతో పడిపూజల నిర్వహణ, డిసెంబర్ 8న గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పల్లివేట కార్యక్రమం ఉంటుందన్నారు.9వ తేదీన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ దంపతులతో మాదన్నపేట చెరువు వద్ద అయ్యప్పస్వామి పంబా ఆరాట్ మహోత్సవం, పంబాసద్ది మహా అన్నదాన కార్యక్రమం, పడిపూజ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.12 న పడిపూజ, సిల్వర్ జూబ్లీ మహోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజల్లో 16న సహస్ర కలిశాభిషేకాల మహోత్సవం, 17 న హరిహర సహిత, సుబ్రమణ్యస్వామి, శాస్తా సహిత సువత్సల ఆంజనేయస్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు,18 స్థల దాతలతో పడిపూజ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.అయ్యప్పస్వామి 27న పుష్పాభిషేకం, పడిపూజ, మండల పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.అలాగే 2026 జనవరి 1న పరకాల ఎమ్మెల్యే రేవూరి సునంద ప్రకాష్ రెడ్డితో పడిపూజ, మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్ తెలిపారు.

# సమ సమాజ నిర్మాణం కోసం బాలల పాత్ర ఎంతో కీలకం

**విజయనగరం జిల్లా,**
విజయనగరం జిల్లా ధర్మపురి ప్రాంతం లో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర తండ్రి ఉమ్మడి విజయనగరం జిల్లా జడ్పిటిసి చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావుకు తగ్గ తనయురాలుగా అందరి నోట అనిపించుకుంటుంది. బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ధర్మపురి పరిసర గ్రామాల నుండి సుమారు 200 మంది బాలబాలికలు వచ్చి పాల్గొన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి చిన్నారులకు స్వయంగా కేకు అందించారు.పిల్లలతో సందడి నిండిన ఈ వేడుకలలో వినోద కార్యక్రమాలు, ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పాల్గొన్న ప్రతి పిల్లవాడికి పుస్తకాలు, పెన్సిల్స్, కాంపస్ బాక్సులు, స్కేల్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, క్రమ శిక్షణ తో పెరిగే నేటి బాలలే రేపటి సమాజానికి మంచి పౌరులు అవుతారన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం బాలల పాత్ర ఎంతో కీలకం అన్నారు.బాలల హక్కులు, వారి భవిష్యత్తు నిర్మాణంలో విద్య ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం చివరిలో బాలబాలికలకు ఫలహారం స్వయంగా పంపిణీ చేసారు. జనసేన సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.



# కవితల పోటీల్లో టాప్10లో నిలిచిన ప్రెస్క్లబ్ అధ్యక్షుడు క్రాంతి

● పురప్రముఖుల నుండి ప్రశంసల వెల్లువ

**చర్చ, ములకలపల్లి:**
ప్రముఖ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితా పోటీల్లో ములకలపల్లి ప్రెస్క్లబ్ అధ్యక్షుడు క్రాంతి టాప్%-%10లో నిలిచారు. అ(పూర్వ) బాల్యం అనే అంశంపై నిర్వహించిన కవితా పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 280 మంది కవులు పాల్గొని తమ కవితలను పంపించగా, అందులో నుండి టాప్%-%10 కవితలను ఎంపిక చేశారు. ఆ కవితల్లో 'మధుర జ్ఞాపకాల హరివిల్లు' అనే శీర్షికతో క్రాంతి రాసిన కవితకు మంచి స్పందన లభించింది. 'పూరిల్లు వాకిట్లో పురివిప్పిన జ్ఞాపకం.. మా బాల్యం ఒక తియ్యని అపురూప కావ్యం' అంటూ సాగే కవితలో బాల్యంలోని మధుర జ్ఞాపకాలను జోడించి, దాగుడుమూతలు, దెయ్యాల కథలు, మామిడి తోటల్లో దొంగతనాలు, కాగితం పడవలు, కోతికొమ్మచ్చి వంటి ఆటలను స్పృశిస్తూ రాసిన కవిత అందరి హృదయాలను హత్తుకుంటుంది. 90 కిడ్స్‌కు దగ్గరగా ఉండే పలు అంశాలను తన కలం ద్వారా అక్షర రూపం ఇచ్చారు. 'ఆ మధుర జ్ఞాపకాలే మాకు శాశ్వత సంపద... ఈ జీవితంలో అవి తీయని, వెచ్చని అనుభూతుల వల' అంటూ పలికిన ముగింపు కవిహృదయాలను మంత్రముగ్దులను




చేస్తుంది. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్‌చే ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ ప్రపంచ ఐఎస్ఓ గుర్తింపు పొందిన సాహితీ సంస్థ అయిన శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన కవితా పోటీల్లో టాప్ %-%10లో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన అనుభవాలనే కవిత రూపంలో రాశానని, అది ఇంతటి విజయాన్ని సాధించడం మాటల్లో చెప్పలేని సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంకా క్రాంతిని ములకలపల్లి ప్రెస్క్లబ్ సభ్యులు అభినందనలతో ముంచెత్తారు. వారితోపాటు ములకలపల్లికి చెందిన పలువురు పురప్రముఖులు క్రాంతిని అభినందించారు.

# నవీన్ యాదవ్ గెలుపు పట్ల ముళ్ళపాటి హర్షంలి



**చర్చ,వైరా** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం పట్ల వైరా మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ నాయకులు హర్షం తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామ గ్రామాన సంబరాలకు పిలుపునిచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్



**చర్చ:- హుస్నాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో సాధించిన విజయాన్ని రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుందామని రాష్ట్ర రవాణా%ఆ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు ఈ గెలుపు ప్రజా పాలన




ప్రభుత్వంపై ప్రజల ఉంచిన నమ్మకానికి నిదర్శనం అని తెలిపారు ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు ఈ విజయానికి కారణమని మంత్రి వెల్లడించారు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జూబ్లీహిల్స్ లో జరిగినటువంటి ఉప ఎన్నికల భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా నియోజకవర్గ మొత్తంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు రాజు బొంగుని శ్రీనివాస్ పున్నసది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండలంలోని వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని సంబరాలు జరిపారు.

# నువ్వుల నూనెను వాడడం మరిచిపోకండి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..

మనం నిత్య జీవితంలో భాగంగా వివిధ రకాల పనులకు అనేక రకాల నూనెలను ఉపయోగిస్తుంటాం. తలకు ఒక నూనె రాస్తే వంటలకు ఒక నూనెను, శరీరానికి మసాజ్ చేసేందుకు ఇంకో నూనెను ఉపయోగిస్తాం. అయితే అన్ని పనులకు ఉపయోగించదగిన నూనె ఒకటుంది. అదే నువ్వుల నూనె. దీన్ని తలకు, శరీరానికి మర్దనా కోసం, వంటలకు కూడా ఉపయోగించవచ్చు. నువ్వుల నూనె అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నువ్వుల నూనె సహజసిద్ధంగా తయారు చేసింది అయి ఉండాలి. అప్పుడు ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నువ్వుల నూనెను మన నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు.చర్మ సంరక్షణకు..నువ్వుల నూనెను వాడడం వల్ల చర్మానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది చర్మాన్ని రక్షిస్తుంది. ఈ నూనెలో అనేక రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. ఈ నూనెను వాడడం వల్ల చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. చర్మం పగలడం



తగ్గుతుంది. పొడిబారడం నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం కాంతివంతంగా మారుతుంది. నువ్వుల నూనె చిన్నారులకు కూడా ఎంతో మేలు చేస్తుంది. వారి ఆరోగ్యాన్ని ఈ నూనె రక్షిస్తుంది. ఈ నూనెలో ఉండే విటమిన్లు, మినరల్స్ చిన్నారుల దేహాన్ని పుష్టిగా ఉండేలా మారుస్తాయి. దీంతో వారు ఆరోగ్యంగా ఉంటారు. ఈ నూనెలో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చిన్నారుల్లో కొవ్వు చేరకుండా చూస్తాయి. దీంతో వారు చిన్న వయస్సులోనే ఊబకాయులుగా మారకుండా ఉంటారు. అధికంగా బరువు పెరగకుండా అడ్డుకోవచ్చు.చిన్నారులకు..చిన్నారులకు కనీసం వారానికి ఒకసారి అయినా సరే శరీరం మొత్తం నువ్వుల నూనెతో మర్దనా చేసి అనంతరం స్నానం చేయించాలి. దీని వల్ల వారికి ఎంతగానో హాయి లభిస్తుంది. కండరాల నొప్పులు తగ్గుతాయి. కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దేహ పుష్టి కలుగుతుంది. వారు రాత్రి పూట చక్కగా నిద్రపోతారు. ఆరోగ్యంగా ఉంటారు. అలాగే వారి మెదడు యాక్టివ్‌గా మారుతుంది. చురుగ్గా ఉంటారు. చదువుల్లో రాణిస్తారు. అలాగే చిన్నారుల వెన్నెముక, కండరాలు బలంగా మారుతాయి. ఇక నువ్వుల నూనెను వాడడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. ఈ నూనెలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆదర్శ ఫౌండేషన్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు..

**చర్చ,హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఆదర్శ ఫౌండేషన్ లో ఉన్న చిన్నారుల నడుమ ఐటీ కంపెనీలైన సెక్యూర్ ఎక్స్ ఫర్ట్స్, పీఆర్ వేర్ ఐటి సొల్యూషన్స్, ఎంఇ టెక్ (ఇండియా, యుకె) ప్రతినిధులు చిల్డ్రన్స్ డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఫౌండేషన్ లో ఉన్న చిన్నారుల అవసరాలను తెలుసుకుని వారికి మేనేజ్ మెంట్ల సహకారంతో యూనిఫార్మ్ లు, బ్యాగ్లు, నిత్యావసర సామాగ్రి పంపిణీ చేశారు. రోజంతా చిన్నారులతో కలిసి ఐటీ టెక్ లు ఆనందంగా గడిపారు. వారితో భోజనం చేసి ఉల్లాసాన్ని నింపారు. పిల్లల చదువు, ఆరోగ్యం, వారి అభివృద్ధికి తమ వంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటామని ప్రతినిధులు తెలిపారు.







# భవిష్యత్ 'కలామ్'లు...

**- రాకెట్ సైన్స్‌పై ఆసక్తి... బాహుబలి రాకెట్ లాంచ్ ప్రత్యక్ష వీక్షణం**

**- ఎంతో స్ఫూర్తినిచ్చిందంటున్న సెయింట్ మేరీస్ విద్యార్థినులు**

**- 'చర్చ'తో తమ అనుభవాలను పంచుకున్న విద్యార్థినులు**















**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** శాస్త్ర సాంకేతికతను భవిష్యత్తు తరాలకు మరింత చేరువ చేసేందుకు భారతదేశ రాకెట్ సైంటిస్టులు చేస్తున్న కషి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతోంది. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తూ, ఎన్నో రికార్డులను బద్దలు కొడుతున్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి ఇటీవల లాంచ్ చేసిన బాహుబలి ఉపగ్రహాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు తాము కూడా రాకెట్ సైంటిస్టులు కావాలని కలలు కంటున్నారు. ఇస్రోను సందర్శించడం ద్వారా ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నామని, తమ భవిష్యత్తుకు ఒక లక్ష్యం లభించిందని అంటున్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోగల సెయింట్ మేరీస్ పాఠశాలకు చెందిన 180 మంది విద్యార్థినులు హెడ్‌మిస్ట్రెస్ రూబీ, అసిస్టెంట్ హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ నిర్మళ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రమణి, స్రవంతి, వాసుకి, విజయశ్రీ, ప్రణవి, మోహన్, సన్నీ, హెల్పర్ మేరీ లతో కలిసి పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయురాలు రూపకళ సహకారంతో ఈనెల 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తిరుపతి జిల్లా, శ్రీహరికోటకు ఎడ్యుకేషనల్ ట్రిప్‌కు వెళ్లి షార్ నుంచి లాంచ్ చేసిన ఎల్.వి.ఎం.3%-%ఎం5/సిఎంఎస్%-%03 మిషన్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు తమ అనుభవాలను 'చర్చ'తో పంచుకున్నారు. విద్యార్థులంతా కలిసి వెళ్లి బాహుబలి రాకెట్‌గా పిలువబడే 4,410 కేజీల బరువు ఉన్న ఈ ఉపగ్రహాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. స్పేస్ స్టేషన్‌ను సందర్శించడం ద్వారా ఎన్నో కొత్త విషయాలను నేర్చుకోగలిగామని చెప్పారు. విద్యార్థుల అనుభవాలు వారి మాటల్లోనే...







**- సాంకేతికంగా అడ్వాన్స్‌డ్‌గా ఉన్న భారత్: కోమల, ఉపాధ్యాయురాలు**



4410 కిలోల బరువు ఉన్న బాహుబలి రాకెట్‌ను లాంచ్ చేసి భారత దేశం తన యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. సాంకేతికంగా భారత దేశం ఎంతో అభివద్ధి చెంది ఇతర దేశాలకంటే ఎంతో ముందుంది. స్వంత లాంచ్‌ప్యాడ్ ఉండి, స్వంత శాటిలైట్స్‌తోపాటు ఇతర దేశాలకు చెందిన శాటిలైట్స్‌ను సైతం ఇస్రో ప్రయోగించడం ఎంతో గర్వకారణంగా ఉంది. విద్యార్థులు ఇస్రోను సందర్శించడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకున్నారు.

**- రాకెట్ లాంచింగ్ చూడటం కొత్త అనుభూతినిచ్చింది: సహస్ర, 10వ తరగతి** : ఇస్రో నుంచి ఉపగ్రహాలను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు చేపట్టిన రాకెట్ లాంచింగ్‌ను నా తోటి విద్యార్థులతో కలిసి వీక్షించాను. ఇది మాకు కొత్త అనుభూతినిచ్చింది. ప్రత్యక్షంగా లాంచ్‌ప్యాడ్‌ను చూడటం ఆనందంగా ఉంది. శాస్త్రవేత్తలు మన దేశాభివద్ధి కోసం చేస్తున్న కషిని ప్రత్యక్షంగా చూసే అదృష్టం కలిగింది.



**- దేశానికి సేవ చేయడం ఓ అదృష్టం: రిషిక, 10వ తగరతి** : శాటిలైట్స్‌ను ప్రయోగించడం ద్వారా దేశానికి సేవ చేయడం ఓ అదష్టం. షార్‌ను సందర్శించడం ద్వారా శాస్త్ర సాంకేతికపై అవగాహన కలిగింది. మా పాఠశాల యాజమాన్యం మాకు ఈ అవకాశాన్ని కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. నేను కూడా భవిష్యత్తులో రాకెట్ సైన్స్ నేర్చుకుని దేశానికి సేవ చేయాలని కోరుకుంటున్నాను.



**- భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాను: షేక్ సబీహా హస్మి, 10వ తరగతి** : నేను రాకెట్ సైన్స్ నేర్చుకుని, ఇస్రోలో చేరి దేశానికి సేవ చేయాలని భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాను. ఇటీవల ఇస్రో లాంచ్ చేసిన బాహుబలి రాకెట్ ద్వారా హిందూ మహా సముద్రంలో చైనా కదలికలను నియంత్రించడానికి దోహదపడుతుందని తెలుసుకున్నాను. అదేవిధంగా బ్రాడ్‌కాస్టింగ్ సేవలను మరింత మెరుగు పర్చేందుకు అవసరమైన శాటిలైట్స్‌ను ఈ రాకెట్ ద్వారా లాంచ్ చేసినట్లు అక్కడి సైంటిస్టులు చెప్పారు.



**- శాస్త్ర సాంకేతికపై పరిజ్ఞానం ఉండాలి: ఎం.డి.ముస్కాన్‌బీ, 10వ తరగతి** : ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి శాస్త్ర సాంకేతికతపై పరిజ్ఞానం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మేము కూడా ఇస్రోను సందర్శించడం ద్వారా ఇరోర చేపట్టే రాకెట్ లాంచ్‌ల గురించి కొంత జ్ఞానాన్ని పొందాము. మన శాస్త్రవేత్తలు ఇస్రో ద్వారా విజయవంతంగా రాకెట్‌లను ప్రయోగిస్తూ ప్రపంచ పటంలో నెంబర్ వన్‌గా నిలుస్తున్నారు. మన దేశం ఏ రంగంలోనూ తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు.



**- భారతదేశం ఎంతో అభివద్ధి చెందింది: మనస్విని, 10వ తరగతి**

అన్ని రంగాల్లోనూ భారతదేశం ఎంతో అభివద్ధి చెందింది. భవిష్యత్తు తరాలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఇస్రో చేస్తున్న కషి అభినందనీయం. త్వరలోనే భారతదేశం యొక్క స్వంత స్పేస్ స్టేషన్‌ను కూడా ఇస్రో ఏర్పాటు చేయనుండటం మనందరికీ గర్వకారణం. ఇది ప్రతి ఒక్కరి విజయంగా భావిస్తున్నాను. ఇస్రోను సందిర్శంచడం కొత్త అనుభూతిని, అనుభవాలను మిగిల్చింది.



## రాజ్యాంగ భద్రత కల్పించాకే 'స్థానికం' నిర్వహించాలి



**హైదరాబాద్:** బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్టీల పరంగా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు అవసరం లేదని చట్టబద్ధంగానే అమలు చేయాలని ఆయన కోరారు. రిజర్వేషన్లను అడ్డుకుంటే బీసీ వ్యతిరేకులకు తగిన గుణ పాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పుర అరుణా స్టూడియో నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. బీసీ సంఘాల నేతలు సి.రాజేందర్, టి.రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, శివయాదవ్, వంశీకృష్ణ, బానాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.16న న్యాయసాధన దీక్ష42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 16న ఇందిరాపార్కు వద్ద న్యాయసాధన దీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం కాచిగూడలో 14 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 20న జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు అన్ని పట్టణాలలో నిరాహార దీక్షలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అలాగే, జనవరిలో పరేడ్‌గ్రౌండ్‌లో 5లక్షల మందితో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అంజి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఏదేమైనా ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అవిశ్రాం తంగా కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ, ప్రజలందరికీ బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపా రు.అధికార కాంగ్రెస్ పార్టీ అఘాయి త్యాలు చేసినా, ఎన్ని అవకతవకలకు పాల్పడినా, ఎన్ని ఘోరాలకు తెగించి నా, తప్పుడు కేసులు బనాయించి, రౌడీలతో బెదిరించినా. భయపడకుం డా నిలబడిన ప్రతి కార్యకర్త ఈ ఎన్నికల్లో నైతికంగా విజేతే అని ఆయన పేర్కొన్నారు. 20 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, కాంగ్రెస్ నాయకుల ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేసినా, దొంగ ఓటర్లను దొరకపట్టి అప్పజెప్పినా.. ఎన్నికల కమీషన్, పోలీసు యంత్రాంగం ఎలా పనిచేసిందో కళ్లారా చూశాం అని తెలిపారు. ఏదేమైనా ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్‌కు అభినందనలు. జై తెలంగాణ అని ఆర్ఎస్పీ నినదించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఓటమి



**హైదరాబాద్, నవంబర్ 14:**తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తూ, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన వెంటనే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎ స్ అధినేత కేసీఆర్ కుమార్తె కవిత ఎక్స్ ( ట్విట్టర్) వేదికగా చేసిన ఒకే ఒక్క పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఉప ఎన్నిక ఫలితం అధికారిక ంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చిన వెంటనే.. ఆమె 'కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ట్వీట్ చేశారు.ఈ ట్వీట్ సాధారణ స్పందన కాదని.. బీఆర్ఎస్ పార్టీ అంతర్గత రాజకీయాలపై కవిత చేసిన సంచలన వ్యాఖ్యగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత చేసిన పోస్ట్, బీఆర్ఎస్ పార్టీలోని ఒక వర్గానికి, ముఖ్యంగా పార్టీలో తమకు తగిన గౌరవం దక్కలేదని భావిస్తున్న కవిత వర్గానికి మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలకు అద్దం పడుతున్నట్లు తెలుస్తోంది.కవిత 'కర్మ' ప్రస్తావన ద్వారా.. పార్టీలో జరుగుతున్న కొన్ని తప్పుడు నిర్ణయాలు.. అనైతిక రాజకీయాల పర్యవసానమే ఈ ఓటమని సూచించినట్లుగా ఉంది. పార్టీలో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆమె పరోక్షంగా ఈ ట్వీట్ ద్వారా పార్టీ అధిష్టానానికి, కేసీఆర్‌కు సంకేతం పంపినట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కవిత తన రాజకీయ ప్రయాణంలో ఎదుర్కొన్న అంతర్గత ఒడిదుడుకులకు.. ఈ జూబ్లీహిల్స్ ఓటమి ఒక రకంగా తమ ప్రత్యర్థులకు తగిన జవాబు అని ఆమె భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ గెలుపు అధికార పార్టీకి బలాన్ని ఇవ్వగా, బీఆర్ఎస్‌లో మాత్రం ఓటమికి బాధ్యులు ఎవరు అనే చర్చను.. అంతర్గత కలహాలను ఈ 'కర్మ హిట్స్ బ్యాక్' ట్వీట్ మరింత పెంచింది.

## వణికిస్తున్న చలి గ్రేటర్‌లో 14.4 డిగ్రీలు



**హైదరాబాద్:** ఈశాన్యం వైపు నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తక్కువకు పడిపోతున్నాయి. దీంతో గ్రేటర్‌వాసులను చలి గజగజా వణికిస్తోంది. వణికిస్తున్న చలిఈ క్రమంలోనే బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14.4డిగ్రీలు, గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30.2డిగ్రీలు, గాలిలో తేమ 36శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రానున్న మరో రెండు రోజులు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు.

# బిహార్ ప్రజలు మోదీపై మరోసారి విశ్వాసం చూపించారు: పీయూష్ గోయల్



**విశాఖపట్నం ,నవంబరు14 :** బిహార్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై బిహార్ ప్రజలు మరోసారి విశ్వాసం చూపించారని ఉద్ఘాటించారు. మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారనడానికి బిహార్‌లో వస్తున్న ఫలితాలే నిదర్శనమని నొక్కిచెప్పారు. బిహార్ ఎన్నికల ఫలితాలు కూడా వస్తున్నాయని.. ప్రజలు భారీ విజయం అందిచబోతున్నారని జోస్యం చెప్పారు.ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.శు క్రవారం) విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఎన్డీఏ కూటమి 181 సీట్లు సాధించటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిహార్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు పీయూష్ గోయల్.

# ఎన్నికల ఫలితాలపై పవన్ రియాక్షన్

**అమరావతి, నవంబర్ 14:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.



మరోవైపు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకున్న ప్రజలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్ల వాహనాన్ని అప్పినపల్లి గ్రామస్తులు వెంబడించి మరీ పట్టుకున్నారు. దీంతో అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యాన్ని పవన్ మెచ్చుకున్నారు. పవన్ స్ఫూర్తితోనే స్మగ్లర్లను పట్టుకున్నామని ప్రజలు చెప్పుకొచ్చారు. ఈ వివరాలను డిప్యూటీ సీఎం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.(శు క్రవారం) ఉదయం తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక టవెరా వాహనం అనుమానాస్పదంగా దూసుకువెళ్లింది. అటవీ అధికారులు ఆ వాహనాన్ని వెంబడించగా వారు బెంగళూరు వైపు వేగంగా వెళ్లిపోయారు. మార్గమధ్యంలో వాహనం నుంచి దూకి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వాహనంలో ఉన్న డ్రైవర్ వేగంగా నడుపుకొంటూ ముందుకు వెళ్లాడు. అయితే అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో చిత్తూరు జిల్లా, అప్పినపల్లి గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించారు.దీంతో డ్రైవర్ కూడా వాహనాన్ని ఒక పక్కన ఆపి పారిపోయాడు. అటవీశాఖ అధికారులు, పోలీసులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 10 ఎర్రచందనం దుంగలు దొరికాయి. ఎర్రచందనం దొంగల ఆటకట్టించే క్రమంలో గ్రామస్తులు చూపిన చొరవ, ధైర్యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. అలాగే అటవీశాఖ అధికారులు, పోలీసులను పవన్ కళ్యాణ్ అభినందించారు.


# టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం



**తిరుమల :** ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలఆలయానికి భక్తులు విరివిగా విరాళాలు సమర్పించుకుంటున్నారు. శుక్రవారం విజయ వాడకు చెందిన మోనిష్ వెంకట సత్య ప్రకాష్ అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం గా అందించారు.ఈ మేరకు దాత తరపున ప్రతినిధి భూషణ్ తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 24 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,129 మంది భక్తులు దర్శించుకోగా 21,026 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా చెల్లించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.13 ఆదాయం వస్తుందని వివరించారు.

# ఏపీలో పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

**విశాఖపట్నం, నవంబర్ 14:** విశాఖ వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుసగా భేటీలు నిర్వహిస్తున్నారు. రిలయెన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావుతో ముఖ్య మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటేడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఏపీపై నమ్మకం ఉంచి... భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.ఒక జీడబ్ల్యు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయెన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన జీపీయూలు, టీపీయూలు, ఏఐ ప్రాసెసర్లను



హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ గిగావాట్ - స్థాయి ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ - డేటా సెంటర్‌ను రిలయెన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది.జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్ రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఏఐ డేటా సెంటర్ కోసం 6 జీడబ్ల్యూపీ సౌర విద్యుత్ ప్రాజెక్టును రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రెటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. రిలయెన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలకు అవకాశాలు రానున్నాయి.

# కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేసిన తాడిపత్రి పోలీసులు



**తాడిపత్రి :** తాడిపత్రి కి చెందిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 12వ తేదీ బుధవారం నాడు పోలీసుల సమక్షంలో టీడీపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేతిరెడ్డిపై తాడిపత్రి పోలీసులు కేసు నమోదు చేశారు.ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన వైసీపీ సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆ నిరసన ర్యాలీని పోలీసులు, టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో పోలీసులు తీరును తప్పుబట్టడమే కాకుండా, టీడీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ కౌన్సిలర్ మల్లికార్జున తాడిపత్రి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు 296, 79, 351(2), 351(3) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయడంపై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పందిoచారు. తాడిపత్రి పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి దూషించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. నమోదు చేసేందుకు పోలీసులు వెనకడుగు వేశారని విమర్శించారు.

# ఇదే సరైన సమయం రండి పెట్టుబడులు పెట్టండి

**విశాఖపట్నం, నవంబర్ 14:** 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థిక oగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంప ద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుత ుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమ ంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దార న్నారు.రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం



చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు.ఇ-గవర్నెన్స్, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది


విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. (శుక్రవారం) విశాఖపట్న ంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసం గించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు.2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్న తను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్



డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు పీయూష్ గోయల్104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతి కతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుదైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణ ంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నా మని వివరించారు పీయూష్ గోయల్.డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలంఇదరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్త ంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినంద నీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు


# రెండు వైపులా యుద్ధానికి సిద్ధం

**న్యూఢిల్లీ :** భారత్, అఫ్ఘనిస్థాన్‌తో రెండు వైపులా యుద్ధం చేయడానికి పాకిస్థాన్ సిద్ధమని ఆ దేశ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రకటించారు. న్యూఢిల్లీలోని ఎర్ర కోట సమీపంలో ఇటీవల కారు పేలుడు సంభవించి 13 మంది మరణించడం, పాక్ నుంచి ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న జైషే మొహమ్మద్‌కు సంబంధించిన ఉగ్రవాది ఈ దాడి చేసినట్లు భద్రతా దళాలు వెల్లడించాయి.ఈ నేపథ్యంలో ఆసిఫ్ పై వ్యాఖ్యలు చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ భారత్, అఫ్ఘాన్ సరిహద్దులను ఎదుర్కొనడానికి తాము సిద్ధమని చెప్పారు. భారత్, అఫ్ఘాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే అదే రీతిలో వాటికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.



# ట్రంప్‌కు క్షమాపణలు చెప్పిన బీబీసీ

**లండన్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు .. ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ క్షమాపణలు చెప్పింది. ట్రంప్ ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసినట్లు బీబీసీపై ఆరోపణలు ఉన్నాయి. 2021 జనవరి 6వ తేదీన ఆయన చేసిన ప్రసంగాన్ని బీసీసీ ఛానల్‌లో ప్రసారం చేయడం వల్లే క్యాపిటల్ హిల్‌లో అల్లర్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే దీనికి సంబంధించి కొన్ని రోజుల క్రితం బీసీసీలో ఉద్యోగం చేస్తున్న ఇద్దరు ఉన్నత వ్యక్తులు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ ప్రోగ్రామ్‌తో ట్రంప్ పేరుప్రఖ్యాతలకు నష్టం కలిగేలా ప్రవర్తించలేదని బీసీసీ వెల్లడించింది. ట్రంప్ దాఖలు చేసిన బిలియన్ డాలర్ల నష్టపరిహారం కేసును బీబీసీ తోసిపుచ్చింది.ఈ నేపథ్యంలో బీసీసీ చైర్మెన్ సమీర్ షా .. వైట్‌హౌజ్‌కు ప్రత్యేకంగా






లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తనతో పాటు సంస్థ క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తాము ప్రసారం చేసిన ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని మళ్లీ ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీసీసీ వెల్లడించింది. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరిస్తున్నామని బీసీసీ చెప్పింది.క్షమాపణలు చెప్పాలని ట్రంప్ లాయర్ ఇటీవల బీబీసీకి లేఖ రాశారు. లేదంటే బిలియన్ డాలర్ల నష్టపరిహారం కేసు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. దీంతో బీబీసీ సంస్థ వెనక్కి తగ్గింది. పనోరమా కరెంట్ అఫైర్స్ సిరీస్‌లో బీసీసీ ట్రంప్ ప్రసంగాన్ని ప్రసారం చేసిన విషయం తెలిసిందే..

# బుమ్రా ధాటికి దక్షిణాఫ్రికా విలవిల
## తొలి రోజు టీమిండియాదే








సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌పై గురిపెట్టిన జట్టు ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈడెన్ గార్డెన్స్‌లో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేత దక్షిణాఫ్రికాను టీమిండియా వణికించింది. తొలి టెస్టులో జస్ప్రీత్ బుమ్రా(35-27) నిప్పులు చెరగడంతో సఫారీలను 159కే ఆలౌట్ చేసిన భారత్ తొలి రోజు పైచేయి సాధించింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన గిల్ సేన వికెట్ కోల్పోయి 37 రన్స్ చేసింది. ఆట ముగిసే సరికి ఓపెనర్ కేఎల్ రాహుల్(13 నాటౌట్), వాషింగ్టన్ సుందర్(6 నాటౌట్) లు క్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ సమం చేసిన టీమిండియా సొంతగడ్డపై జోరు చూపిస్తోంది. వెస్టిండీస్‌ను వైట్‌వాష్ చేసిన భారత్ ఈసారి డబ్ల్యూటీసీ విజేత దక్షిణిఫ్రికాను రెండొందలలోపే కుప్పకూల్చింది. పేస్ ట్రాక్ మీద ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా(5-27) రెచ్చిపోవడంతో సఫారీలు డగౌట్‌కు క్యూ కట్టారు. బుమ్రాకు కుల్దీప్ యాదవ్ తోడవ్వడంతో పర్యాటక జట్టు ఆలౌటయ్యింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(12) వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్(6 నాటౌట్), కేఎల్ రాహుల్(13 నాటౌట్) మరో వికెట్ పడనీయలేదు. అయితే.. వెలుతురు తగ్గిపోవడంతో త్వరగానే ఆటను ముగించారు. దాంతో.. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసిన టీమిండియా ఇంకా 122 పరుగులు వెనకబడి ఉంది. రికెల్టన్‌ను బౌల్డ్ చేసిటాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్(23) ఎడెన్ మర్క్‌రమ్(31)లు ధనాధన్ ఆడుతూ భారత్‌పై ఒత్తిడి పెంచాలనుకున్నారు. తొలి వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని జస్ప్రీత్ బుమ్రా విడదీసి వికెట్ల వేటకు తెరతీశాడు. మొదట రికెల్టన్‌ను బౌల్డ్ చేసిన యార్కర్ కింగ్ ఆ తర్వాత.. మర్క్‌రమ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ తెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించాడు. 82కే మూడు వికెట్ల పడిన వేళ.. కుర్రాళ్లు టోనీ బ్రిట్జ్(24), ట్రిస్టన్ స్టబ్స్(15 నాటౌట్) సఫారీ టీమ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. అయితే.. ఈ జోడీని విడదీసిన బుమ్రా.. ఆ తర్వాత మరో రెండు వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాంసించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా టెయిలెండర్ల సాయంతో స్టబ్స్ జట్టు స్కోర్ రెండొందలు దాటించాలనుకున్నాడు. కానీ.. హర్మర్, కేశవ్ మహారాజ్(0)లను ఔట్ చేసిన బుమ్రా 159కేసఫారీల ఇన్నింగ్స్ ముగించాడు.

# టీ20 వరల్డ్ కప్ ముందు భారత్‌కు గుడ్‌న్యూస్




వచ్చే ఏడాది టీ 20 వరల్డ్ కప్ 2026) జరగనుంది. తమ టైటిల్ ను నిలబెట్టుకోవాలని టీమిండియా(రెడీ అవుతోంది. ఈ క్రమంలోనే భారత్ ఓ గుడ్ న్యూస్ వచ్చింది. గాయం కారణంతో విశ్రాంతి తీసుకుంటున్న హార్దిక్ పాండ్యాటీ20 ప్రపంచ కప్‌కు చాలా ముందుగానే తిరిగి రావడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆసియా కప్ లో గాయం కారణంతో తరువాత జరిగిన మ్యాచులకు, ఆస్ట్రేలియా టూర్ కు దూరమైన సంగతి తెలిసిందే. ఆసియా కప్ 2025 సమయంలో హార్దిక్ పాండ్యా క్వాడ్రిసెప్స్ కండరాల గాయంతో జట్టుకు బిగ్ షాక్ తగిలిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి హార్దిక్ పాండ్యా పాకిస్తాన్‌తో జరిగిన కీలక ఫైనల్‌తో పాటు ఆస్ట్రేలియా పర్యటనకు దూరమయ్యాడు. ఆసియా కప్ 2025 సెమీ ఫైనల్లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్ తర్వాత హార్దిక్ పాండ్యా తొలిసారిగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరఫున ఆడనున్నాడు. ఈ దేశీయ టీ20 టోర్నీలో పాండ్యా మొదటి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఆ తర్వాత రాబోయే దక్షిణాఫ్రికాతో వన్డే, టీ20 సిరీస్‌లలో భారత జట్టులోకి తిరిగి వస్తాడు. హార్దిక్ పాండ్యా ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కోలుకుంటున్నాడు. నవంబర్ 26న బెంగాల్‌తో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ ప్రారంభ మ్యాచ్‌కు హార్దిక్ ఫిట్‌గా ఉంటాడని ఓ నివేదిక తెలిపింది. ఒకవేళ ఏమైనా ఆలస్యమైతే, నవంబర్ 28న పుదుచ్చేరితో జరిగే టోర్నమెంట్ రెండో మ్యాచ్ నాటికి ఈ ఆల్‌రౌండర్ ఖచ్చితంగా యాక్షన్‌లోకి తిరిగి వస్తాడనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గాయం నుంచి కోలుకున్న తర్వాత పాండ్యాకు ఎటువంటి విశ్రాంతి ఉండదు. మరోవైపు హార్దిక్ పాండ్యా చివరగా ఆడిన ఆసియా కప్( 2025) టోర్నమెంట్ అతనికి అంతగా కలిసి రాలేదు. ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 48 పరుగులు చేసి.. 4 వికెట్లు మాత్రమే తీయగలిగాడు.

# షమీని వదులుకుంటున్న సన్‌రైజర్స్




భారత సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ గడ్డుకాలం ఎదుర్కొంటున్నాడు. ఫిట్‌నెస్ చాటుకున్నా సరే అతడికి జాతీయ జట్టులో చోటుదక్కడం లేదు. అసలే సెలెక్టర్ల తీరుతో విసిగిపోతున్న ఈ స్టార్ పేసర్‌కు ఐపీఎల్‌లోనూ షాక్ తగలనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ అతడిని వదులుకునేందుకు సిద్ధమైంది. రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ షమీని ట్రేడ్ పద్ధతిని అమ్మేయాలని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. అనుభవజ్ఞుడైన షమీని కొనేందుకు లక్నో సూపర్ జెయింట్స్ ఆసక్తి చూపిస్తోంది. ఈ వెటరన్ కోసం ఇరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు నడుస్తున్నాయి. ధర ఫైనల్ అయిందంటే అధికారిక ప్రకటన రేపో మాపో రావడం ఖాయం. ఐపీఎల్ 19వ సీజన్‌కు రిటెన్షన్ గడువు నవంబర్ 15. శనివారం సాయంత్రం 3 గంటల లోపే అట్టిపెట్టుకుంటున్న ఆటగాళ్ల జాబితాను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యాయి ఫ్రాంచైజీలు. అందులో భాగంగానే ట్రేడ్ డీల్‌ను ఉపయోగించుకుంటున్నాయి పలు జట్లు. తమకు అవసరం లేని,, ఇతర ఫ్రాంచైజీ కోరుకుంటున్న ఆటగాళ్లను స్వాప్ విధానంలో మార్చుకుంటున్నాయి. ఈ క్రమంలోనే పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ ను ముంబై ఇండియన్స్‌కు రూ. 2కోట్లకు అప్పగించిన లక్నో.. ఈసారి సన్‌రైజర్స్ నుంచి షమీని తీసుకోవాలనుకుంటోంది. నిరుడు వేలంలో అతడిని ఆరెంజ్ ఆర్మీ రూ10 కోట్లకు కొన్నది. సో.. ఇప్పుడు అంతే ధరకు షమీని లక్నోకు అమ్మాలని కావ్యా మారన్ టీమ్ అనుకుంటోంది. ప్రస్తుతం ఇరుజట్ల యజమానుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అదే మొత్తానికి అంగీకరిస్తే.. వచ్చే సీజన్‌లో షమీ లక్నో జెర్సీతో బరిలోకి దిగుతాడు. 18వ సీజన్లో హైదరాబాద్ తరఫున ఆడిన షమీ 14 మ్యాచుల్లో 6 వికెట్లతో నిరాశపరిచాడు. రంజీ ట్రోఫీలో నిప్పులుసమాచారం లేదంటూ తనను పక్కన పెడుతున్న సెలెక్టర్ల వైఖరిని విమర్శిస్తూనే.. రంజీ ట్రోఫీలో షమీ నిప్పులు చెరుగుతున్నాడు. తన ఫిట్‌నెస్‌పై వస్తున్న తప్పుడు వార్తలకు చెక్ పెడుతూ వికెట్ల వేట కొనసాగిస్తున్నాడీ స్పీడ్‌స్టర్. ఉత్తరాఖండ్‌పై ఏడు వికెట్లతో చెలరేగిన షమీ.. గుజరాత్‌పైనా విజృంభించాడు. చివరిరోజు ఐదు వికెట్లు తీసిన ఈ పేస్ గన్.. బెంగాల్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. రెండో ఇన్నింగ్స్‌లో విజయం దిశగా సాగుతున్న ప్రత్యర్థిని షమీ దెబ్బకొట్టగా.. పన్నెండేళ్ల తర్వాత బెంగాల్ జట్టు గుజరాత్‌పై విజయాన్ని చవిచూసింది.

# ఈ దేశంలో వ్యాపారం కష్టమే
## అసోచామ్ తాజా నివేదికలో తేటతెల్లం



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, కేరళ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిషా, హిమాచల్ ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, దాద్రా అండ్ నగర్ హవేలీ, గోవా, జమ్ముకశ్మీర్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రెగ్యులేటరీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్యల్ని అసోచామ్ తమ నివేదికలో ప్రధానంగా ప్రస్తావించడం గమనార్హం. భూమి, భవన-నిర్మాణ, కార్మిక, పర్యావరణ, వాణిజ్య, పన్నులు, మౌలిక సదుపాయాలు తదితర రంగాల్లో ఇబ్బందికర పరిస్థితులున్నట్టు తేల్చింది. సంక్లిష్టకర విధానపరమైన అడ్డంకులు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల అభివృద్ధికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం అసోచామ్ ఇప్పుడిదే చెప్తున్నది. 'భారతీయ రాష్ట్రాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరిట గురువారం ఓ నివేదికను అసోచామ్ విడుదల చేసింది. రెగ్యులేటరీ జాప్యాలు, వ్యయాలు, ప్రభావవంతమైన సింగిల్ విండో వ్యవస్థల కొరత వంటివి ఎంఎస్ఎంఈల వ్యాపార నిర్వహణను కష్టతరం చేస్తున్నాయని పేర్కొన్నది. దేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో కీలక రెగ్యులేటరీ, మౌలికపరమైన అడ్డంకులు వ్యాపార కార్యకలాపాలకు అవరోధాలుగా ఉన్నాయని అసోచామ్ తమ నివేదికలో స్పష్టం చేసింది. జీఎస్టీ సంబంధిత సమస్యలు, సంక్లిష్టమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, రిఫండ్‌లో ఆలస్యాలు, తరచూ ఐటీసీ వివాదాలు, ఈ-వే బిల్లుల వంటి రవాణా, విద్యుత్తు సరఫరా తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ఇబ్బందులున్నాయని వివరించింది. ఇక కఠినమైన కంపెనీ చట్టాలు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిబంధనలు, సర్టిఫికేషన్ జాప్యాలు, బయోటెక్ ప్రొడక్ట్స్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల్లో అస్పష్టత వంటివి ఎంఎస్ఎంఈలకు పెను భారంగా ఉన్నాయి. కాగా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న వ్యవస్థలు గాడితప్పాయన్న అసోచామ్.. వెంటనే జవాబుదారీతనంతో కూడిన వ్యవస్థలతో వాటిని క్రమబద్ధీకరించాలని, మల్టీపుల్ విండోల స్థానంలో సింగిల్ విండో సిస్టమ్స్‌ను తీసుకురావాలని నొక్కిచెప్పింది. డిజిటలైజ్డ్, సమర్థవంతమైన సింగిల్ విండో వ్యవస్థలు రాష్ట్రాల్లో పెట్టుబడు లకు దోహదం చేస్తాయని గుర్తుచేసింది.

# అన్ని బ్యాంకుల చిరునామాలు మారిపోయాయి




తదుపరిసారి మీరు మీ బ్యాంక్ వెబ్‌సైట్‌ను తెరవడానికి ఆన్‌లైన్‌లో వెళ్ళినప్పుడు ఒక క్షణం ఆగండి. ఎందుకంటే మీ వేళ్లు అలవాటుగా అని టైప్ చేస్తుంటే ఈ విషయాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ పూర్తిగా మారిపోయింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఒక పెద్ద, కఠినమైన నిర్ణయం తరువాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్‌తో సహా దేశంలోని దాదాపు అన్ని పెద్ద, చిన్న బ్యాంకులు తమ వెబ్‌సైట్ చిరునామాలను (డొమైన్ పేర్లు) మార్చాయి. సైబర్ మోసగాళ్ల నుండి మీరు కష్టపడి సంపాదించిన డబ్బును రక్షించుకోవడానికి ఇప్పటివరకు తీసుకున్న అతిపెద్ద చర్య ఇది. ఆ రైతులకు గుడ్‌న్యూస్.. ఒకేసారి రూ. 4000 పీఎం కిసాన్ డబ్బులు!బ్యాంకులు తమ పురాతనమైన, ప్రసిద్ధ వెబ్‌సైట్‌లను ఎందుకు మార్చాయి? స్పష్టమైన సమాధానం ఏమిటంటే పెరుగుతున్న ఫిషింగ్ సంఘటనలు. ఫిషింగ్ అనేది ఒక రకమైన సైబర్ మోసం, దీనిలో నేరస్థులు మిమ్మల్ని లొంగిపోయేలా చేయడానికి మీ బ్యాంక్ వెబ్‌సైట్ లాగా కనిపించే నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టిస్తారు. ఇప్పటివరకు, మోసగాళ్ళు 'లేదా 'వంటి చిరునామాతో మీ బ్యాంక్ లాగా కనిపించే నకిలీ వెబ్‌సైట్‌నులాగా సృష్టించేవారు. ఈ నకిలీ వెబ్‌సైట్‌లు రూపం, డిజైన్, లోగోలో ఒకేలా ఉండేవి. నేరస్థులు "మీ ఖాతా బ్లాక్ చేయబడింది," "మీ గడువు ముగిసింది," లేదా "మీరు రూ. 50,000 లాటరీని గెలుచు కున్నారు" అని మీకు లేదా ఇమెయిల్ పంపుతారు. ఈ సందేశంలో లింక్ ఉంటుంది. ఒక కస్టమర్ భయాందోళన లేదా దురాశతో లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత వారు అసలు వెబ్‌సైట్‌కు బదులుగా నకిలీ వెబ్‌సైట్‌కు మళ్ళిస్తారు. అక్కడ వారు తమ పనిని పూర్తి చేస్తున్నామని నమ్మి వారి నిజమైన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ , నమోదు చేస్తారు. ఈ గోప్యమైన సమాచారం అంతా మోసగా ళ్లకు చేరుతుంది. వారు మీ ఖాతాను వారి ఆధీనంలోకి తీసుకుంటారు. ఎవరైనా లేదా '. డొమైన్‌ను సులభంగా కొనుగోలు చేయగలరు. కాబట్టి నేరస్థులను ఆపడం కష్టం. కొత్త 'భద్రతా కవచం' మిమ్మల్ని ఎలా రక్షిస్తుంది? ఈ మోసపూరిత నెట్‌వర్క్‌ను ఛేదించడానికి డొమైన్‌ను అమలు చేసింది. ఇది ఎవరైనా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయగల సాధారణ డొమైన్ కాదు. వంటి డొమైన్‌లను ఏ వ్యక్తి లేదా కంపెనీ అయినా సులభంగా నమోదు చేసుకోవచ్చు. కానీ 'ను 'సూపర్ సెక్యూర్' లేదా 'హై-సెక్యూరిటీ జోన్' గా పరిగణిస్తారు. ఈ డొమైన్‌ను పొందడానికి బ్యాంకులు కఠినమైన ధృవీకరణ ప్రక్రియను నిర్వహించాలి. ఈ డొమైన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ప్రత్యక్ష అనుమతి పొంది, దాని అన్ని అవసరాలను తీర్చిన ఆర్థిక సంస్థలకు మాత్రమే కేటాయిస్తారు. దీని అర్థం ఏ మోసగాడు లేదా సైబర్ నేరస్థుడు '.' పేరును ఉపయోగించి నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించలేరు. ఈ డొమైన్ అనేది మీరు నిజమైన, ధృవీకరించిన, సురక్షితమైన బ్యాంకింగ్ పోర్టల్‌లో ఉన్నారని నిర్ధారించే హామీ. ఇది ప్రత్యేక గుర్తింపు కార్డుగా ఉంటుంది. ఇది భారతదేశంలోని ప్రభుత్వ వెబ్‌సైట్‌లకు లేదా ప్రామాణిక గుర్తింపు లాంటిది.

# గ్యాస్ దోపిడి చేస్తున్నారు రిలయన్స్ ఇండస్ట్రీస్‌పై తీవ్ర ఆరోపణలు




రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్‌బావుల నుండి సుమారు 1.55 బిలియన్ డాలర్ల విలువైన గ్యాస్‌ను దొంగిలించి ందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ కేసు నవంబర్ 18న విచారణకు రానుంది. నివేదిక ప్రకారం. బాంబే హైకోర్టు నవంబర్ 4న కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని చైర్మన్ ముఖేష్ అంబానీపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. 2004, 2014 మధ్య కృష్ణ గోదావరి బేసిన్‌లోని యాజమాన్యంలోని బ్లాకులలో రిలయన్స్ ఇండస్ట్రీస్ సైడ్‌వే బావులను తవ్వడం ద్వారా భారీ మోసానికి పాల్పడిందని పిటిషన్ ఆరోపించింది. దీని వలన క్షేత్రాల నుండి గ్యాస్ దొంగిలించబడి రిలయన్స్ బ్లాకులకు బదిలీ చేయబడింది. దొంగతనం, దుర్వినియోగం, నమ్మక ద్రోహం కింద రిలయన్స్, దాని డైరెక్టర్లపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్ కోర్టును కోరింది. కుట్ర ముంబైలో జరిగిందని, అందువల్ల దర్యాప్తు చేసే అధికార పరిధి ఉందని పిటిషనర్ వాదించారు. దొ ంగిలించబడిన గ్యాస్ విలువ 1.55 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, దానితో పాటు 174.9 మిలియన్ డాలర్ల వడ్డీ కూడా ఉందని పేర్కొన్న కాంట్రాక్టులు, దర్యాప్తు నివేదికలు,.షా కమిటీ నివేదికతో సహా కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ కోర్టును కోరినట్లు నివేదిక పేర్కొంది. ఈ సమస్య కొత్తది కాదు. నమ్మక ద్రోహం కింద రిలయన్స్, దాని డైరెక్టర్లపై కేసులు నమోదు 2013లోనే గ్యాస్ దొంగతనాన్ని అనుమానించి ప్రభుత్వానికి నివేదిం చింది. అయితే రిలయన్స్ ఈ గ్యాస్ స్వభావరీత్యా వలస వెళు ్తందని, అంటే ఇది సహజంగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రవహి స్తుంది, కాబట్టి దానిని తీయడం తప్పు కాదని వాదించింది. ఈ సం వత్సరం ప్రారంభంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ వివాదంలో మధ్య వర్తిత్వంలో గెలిచింది. అయితే ఫిబ్రవరి 14న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఒక ఉత్తర్వులో ఇది ప్రజా విధానానికి, భారతదేశ ప్రయోజనాలకు విర ద్ధమని పేర్కొంటూ ఈ నిర్ణయాన్ని రద్దు చేసింది. అమెరికన్ కన్సల్టెన్సీ సంస్థ డెగోలియర్ అండ్ మాక్‌నాటన్ నివేదిక రిలయన్స్ అనుమతి లేకుండా క్షేత్రాల నుండి గ్యాస్‌ను వెలికితీసిందని నిర్ధారించడం కూడా గమనించదగ్గ విషయం.

## బాలీవుడ్ స్టార్ హీరోతో జతకట్టబోతున్న పెద్ది డైరెక్టర్



'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సనా. మొదటి సినిమాకే టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ దర్శకుడు చిన్న పాయింట్‌తో రెండు గంటల పాటు ప్రేక్షకులని కట్టిపడేసేలా చేశాడు. తొలి సినిమాతోనే ఇండస్ట్రీలో స్టార్ డైరెక్టర్స్ లిస్టులో చేరిపోయిన బుచ్చిబాబు, ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్. ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపి, ముందుగానే అడ్వాన్స్ కూడా ఇచ్చారని తెలుస్తోంది. దాదాపు ?500 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందనుందట. ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ ఫైనల్ దశలో ఉంది. ఇది పూర్తయ్యాకే షారుఖ్ ఖాన్ సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మూడో సినిమాకే బుచ్చిబాబు షారుఖ్ ఖాన్‌తో పని చేసే అవకాశం రావడం నిజంగానే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించే విషయమే. ఇప్పుడు అందరి దృష్టి ఈ క్రేజీ మల్టీ-ఇండస్ట్రీ కోలాబరేషన్‌పై పడింది. బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా ప్రాజెక్టులతో బుచ్చిబాబు ఇండస్ట్రీని షేక్ చేయడం ఖాయం అంటున్నారు.

## పాస్ పోర్ట్ తరహాలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ పాస్




మహేష్ బాబు హీరోగా, ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. గత కొద్ది రోజులుగా ఈ మూవీ చిత్రీకరణ శరవేగంగా దూసుకెళుతోంది. భారీ బడ్జెట్‌తో, మహేష్ కెరీర్‌లోనే అత్యంత పెద్ద ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానులు, సినీ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గ్లోబ్‌ట్రాటర్ అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక అప్‌డేట్స్ నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న గ్రాండ్ ఈవెంట్‌లో రానున్నాయి. అయితే ఈ ఈవెంట్‌కి సంబంధించిన ఏ వార్త అయిన క్షణాలలో వైరల్ అవుతుంది. ఈ ఈవెంట్‌కు హాజరయ్యే అభిమానుల కోసం చిత్రబృందం ప్రత్యేకంగా "పాస్‌పోర్ట్ స్టైల్" పాస్‌లను రూపొందించింది. ప్రస్తుతం ఇవిసోషల్ మీడియాలో భారీగా వైరల్ అవుతున్నాయి. పాస్ ప్రత్యేకత ఏంటంటే.. ప్రీలుక్‌లో మహేష్ బాబు మెడలో కనిపించిన త్రిశూలం లోగో ఆధారంగా ప్రత్యేక డిజైన్ చేశారు. లోపల మహేష్, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, రాజమౌళి ఫొటోలు ఉన్నాయి. ఈవెంట్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్, మ్యాప్, ప్రవేశ సూచనలు కూడా అందులో పొందుపరిచారు. పసుపు రంగు అట్టతో, చూడటానికి అచ్చం అసలైన పాస్‌పోర్ట్‌లాగే కనిపిస్తుండడం దీని ప్రత్యేకతముద్రించి ఉంది. ఈ కొత్త ఐడియా చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఈ ఐడియా వెనుక కేవలం క్రియేటివిటీ మాత్రమే కాదు, పక్కా స్ట్రాటజీ కూడా ఉందని కామెంట్ చేస్తున్నారు 'పాస్‌పోర్ట్' అనడం వల్ల దానికి ఒక స్పెషల్ వాల్యూ, థీమ్ యాడ్ అయ్యింది. ఇక రీసెంట్‌గా రాజమౌళి ఓ వీడియోని విడుదల చేసి అందులో పాస్ ఉన్న వారినే ఈవెంట్‌కు అనుమతిస్తారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న తప్పుడు వార్తలను నమ్మవద్దు అని అభిమానులను అప్రమత్తం చేశారు. ఇక ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే పాత్రలో కనిపించనుండగా, ప్రియాంక చోప్రా 'మందానికి' పాత్రలో కనిపించి అలరించనుంది. ఇక రీసెంట్‌గా విడుదల చేసిన 'సంచారి' పాట సోషల్ మీడియాలో రికార్డులు బ్రేక్ చేస్తోంది. శ్రుతి హాసన్ ఆలపించిన ఈ భావగీతం ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది.

## ఈ సుకుమారి స్పర్శతో వెన్నెల వజ్రం అవుతుందేమో



అనుపమ పరమేశ్వరన్.. ఈ పేరు తెలియని వారుండరు. తెలుగులో ఈమెకు మాములు క్రేజ్ లేదు. ఆమె ప్రధానంగా తెలుగు, మలయాళం, తమిళ చిత్రాలలో కథానాయికగా నటిస్తుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను అభిమానులతో పంచుకుంది ఈ ముద్దగుమ్మ. ఇప్పుడు ఈ ఫోటోలను ఇంటర్నెట్?లో తెగ వైరల్ అవుతున్నాయి. 18 ఫిబ్రవరి 1996న కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ జిల్లా ఇరింజలకుడాలో జన్మించింది అందాల భామ అనుపమ పరమేశ్వరన్. పరమేశ్వరన్ ఎరెక్కత్, సునీత పరమేశ్వరన్ దంపతులు ఈ వయ్యారి తల్లిదండ్రులు. ఆమెకు అక్షయ్ అనే ఒక తమ్ముడు కూడా ఉన్నాడు. కేరళలోని ఇరింజలకుడాలో డాన్ బాస్కో హయ్యర్ సెకండరీ స్కూల్ లో పాఠశాల విద్యను అభ్యసించింది ఈ ముద్దుగుమ్మ. కొట్టాయంలోని %జమీా% కళాశాలలో కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌ల గ్రాడ్యుయేషన్ చేస్తున్న సమయంలో సినిమా ఛాన్స్ రావడంతో దీన్ని మధ్యలో వదిలేసింది. 18 ఫిబ్రవరి 1996న కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ జిల్లా ఇరింజలకుడాలో జన్మించింది అందాల భామ అనుపమ పరమేశ్వరన్. పరమేశ్వరన్ ఎరెక్కత్, సునీత పరమేశ్వరన్ దంపతులు ఈ వయ్యారి తల్లిదండ్రులు. ఆమెకు అక్షయ్ అనే ఒక తమ్ముడు కూడా ఉన్నాడు. కేరళలోని ఇరింజలకుడాలో డాన్ బాస్కో హయ్యర్ సెకండరీ స్కూల్ లో పాఠశాల విద్యను అభ్యసించింది ఈ ముద్దుగుమ్మ. కొట్టాయంలోని %జమీా% కళాశాలలో కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌ల గ్రాడ్యుయేషన్ చేస్తున్న సమయంలో సినిమా ఛాన్స్ రావడంతో దీన్ని మధ్యలో వదిలేసింది. 2015లో నివిన్ పౌలీతో కలిసి ప్రేమమ్ అనే మలయాళీ చిత్రంతో వెండితెరకు పరిచయం అయ్యింది. అది కమర్షియల్‌గా విజయం సాధించింది. జేమ్స్ %ఽ% ఆలిస్ అడల్ట్ ఇసాబెల్ (పింకీ) పాత్ర చేసింది. కోడి సినిమాతో తమిళంలో తొలిసారి నటించింది. ఈ సినిమా ఆ యావరేజ్ అయినప్పటికీ ఆమె నటనకి మంచి మార్కులు పడ్డాయి. 2015లో నివిన్ పౌలీతో కలిసి ప్రేమమ్ అనే మలయాళీ చిత్రంతో వెండితెరకు పరిచయం అయ్యింది. అది కమర్షియల్‌గా విజయం సాధించింది. జేమ్స్ %ఽ% ఆలిస్ అడల్ట్ ఇసాబెల్ (పింకీ) పాత్ర చేసింది. కోడి సినిమాతో తమిళంలో తొలిసారి నటించింది. ఈ సినిమా ఆ యావరేజ్ అయినప్పటికీ ఆమె నటనకి మంచి మార్కులు పడ్డాయి. 2016లో నితీన్ సమంత జంట నటించిన అఆ అనే చిత్రంలో నాగవల్లి అనే పాత్రలో తెలుగు తెరకు పరిచయం అయింది ఈ బ్యూటీ. దీనికి జీ సినీ అవార్డ్స్ తెలుగు వారిచే గర్ల్ నెక్స్ట్ డోర్ అవార్డును కైవసం చేసుకుంది. అదే ఏడాది తెలుగు ప్రేమమ్ సినిమాలోనూ ఓ హీరోయిన్ గా నటించింది. దీనికి %××ఖీూ% ఉత్సవం ఉత్తమ సహాయ నటి %-% తెలుగు అవార్డు అందుకుంది. 2016లో నితీన్ సమంత జంట నటించిన అఆ అనే చిత్రంలో నాగవల్లి అనే పాత్రలో తెలుగు తెరకు పరిచయం అయింది ఈ బ్యూటీ. దీనికి జీ సినీ అవార్డ్స్ తెలుగు వారిచే గర్ల్ నెక్స్ట్ డోర్ అవార్డును కైవసం చేసుకుంది. అదే ఏడాది తెలుగు ప్రేమమ్ సినిమాలోనూ ఓ హీరోయిన్ గా నటించింది. దీనికి %××ఖీూ% ఉత్సవం ఉత్తమ సహాయ నటి %-% తెలుగు అవార్డు అందుకుంది. 2017లో శతమానం భవతి చిత్రంలో కథానాయకిగా ఆకట్టుకుంది. తర్వాత ఉన్నది ఒకటే జిందగీ, హలో గురు ప్రేమ కోసమే, రాక్షసుడు, కార్తికేయ 2 లాంటి మరికొన్ని తెలుగు హిట్ చిత్రాల్లో కథానాయికగా నటించింది. గత ఏడాది తెలుగు ఈగల్, టిల్లు స్క్వేర్ చిత్రాల్లో నటించింది. మధ్యలో మరికొన్ని చిత్రాల్లో కనిపించింది. 2017లో శతమానం భవతి చిత్రంలో కథానాయకిగా ఆకట్టుకుంది. తర్వాత ఉన్నది ఒకటే జిందగీ, హలో గురు ప్రేమ కోసమే, రాక్షసుడు, కార్తికేయ 2 లాంటి మరికొన్ని తెలుగు హిట్ చిత్రాల్లో కథానాయికగా నటించింది. గత ఏడాది తెలుగు ఈగల్, టిల్లు స్క్వేర్ చిత్రాల్లో నటించింది. మధ్యలో మరికొన్ని చిత్రాల్లో కనిపించింది. ఈ ఏడాది కోలీవుడ్ మూవీ డ్రాగన్?లో ఆకట్టుకుంది. దీంతో పాటు కిష్కింధపూరి, పరదా సినిమాలతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ ముద్దుగుమ్మ. వీటిలో కిష్కింధపూరికి మంచి రెస్పాన్స్ వచ్చింది. పరదా పర్వాలేదు అనిపించింది. అలాగే మలయాళంలో జానకి %జ/ం% స్టేట్ ఆఫ్ కేరళ, పెట్ డిటెక్టివ్ సినిమాలు కూడా చేసింది. తమిళంలో ఈమె హీరోయిన్?గా నటించిన బైసన్ సినిమా ఇటీవల విడుదల అయింది. ఈ చిత్రం తమిళ్ సహా తెలుగులో కూడా మంచి విజయాన్ని అందుకుంది. లాక్డౌన్ చిత్రాల్లో నటిస్తుంది ఈ బ్యూటీ. ఈ ఏడాది కోలీవుడ్ మూవీ డ్రాగన్?లో ఆకట్టుకుంది. దీంతో పాటు కిష్కింధపూరి, పరదా సినిమాలతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ ముద్దుగుమ్మ. వీటిలో కిష్కింధపూరికి మంచి రెస్పాన్స్ వచ్చింది. పరదా పర్వాలేదు అనిపించింది. అలాగే మలయాళంలో జానకి %జ/ం% స్టేట్ ఆఫ్ కేరళ, పెట్ డిటెక్టివ్ సినిమాలు కూడా చేసింది. తమిళంలో ఈమె హీరోయిన్?గా నటించిన బైసన్ సినిమా ఇటీవల విడుదల అయింది. ఈ చిత్రం తమిళ్ సహా తెలుగులో కూడా మంచి విజయాన్ని అందుకుంది. లాక్డౌన్ చిత్రాల్లో నటిస్తుంది ఈ బ్యూటీ.

## డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఇచ్చిన మాటను సందీప్ రెడ్డి వంగా




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందనున్న కాప్ డ్రామా 'స్పిరిట్'. నాలుగేళ్లుగా వార్తల్లో నిలుస్తున్న ఈ సినిమా షూటింగ్ సెట్స్‌పైకి రాలేదు. 'యానిమల్' తర్వాత షూటింగ్ మొదలవుతుందని ప్రకటించినప్పటికీ ప్రభాస్ ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో ఆలస్యమైంది. గత ఏడాది నుంచి 'ది రాజాసాబ్', 'ఫౌజీ' సినిమాల షూటింగ్ పూర్తయిన తర్వాత 'స్పిరిట్' స్టార్ట్ అవుతుందని వార్తలు వస్తున్నాయి. కానీ, ఇప్పటివరకు దానిపై ఎలాంటి అప్‌డేట్ లేదు. సందీప్-ప్రభాస్ కాంబో సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులను ఈ ఆలస్యం నిరాశకు గురిచేస్తోంది. అయితే, తాజాగా ఆ సినిమాపై సందీప్ రెడ్డి వంగా బిగ్ అప్‌డేట్ ఇచ్చాడు. హైదరాబాద్‌లో జరిగిన 'జిగిరి' ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఈ నెలాఖరు నుంచి ప్రభాస్ 'స్పిరిట్' షూటింగ్ మొదలవుతుందని తెలిపాడు వంగా. అయితే, హను రాఘవపూడి దర్శకత్వంలో వార్ డ్రామాగా తెరకెక్కుతున్న 'ఫౌజీ' సినిమాకు సంబంధించిన షూటింగ్ పెండింగ్‌లోనే ఉంది. ఇక, 'ది రాజాసాబ్' షూటింగ్ దాదాపు పూర్తయినా, 'స్పిరిట్'కు డేట్స్ ఇవ్వాలంటే ప్రభాస్ రెండు చిత్రాలకు రెండు డిఫరెంట్ లుక్స్ మేనేజ్ చేయాలి. స్పిరిట్'లో ప్రభాస్ పాత్ర ఇప్పటివరకు చేసినవాటికి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. దీనికి తగ్గట్టు మానసికంగా, శారీర కంగా కూడా సిద్ధం కావాలి. అందుకే సందీప్ చేసిన ప్రకటన నిజమవుతుందా? లేదా? అనేది ప్రస్తుతానికి చెప్పలేం. ఇప్పుడు షూటింగ్ మొదలుకాకపోతే వచ్చే ఏడాది వరకు స్పిరిట్ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఎదురుచూడాల్సిందే మరి. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా చేసిన 'స్పిరిట్' సౌండ్ లాంచ్ భారీ బజ్ క్రియేట్ చేసింది. ఈ ఎక్స్‌ప్లోసివ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందోనని డార్లింగ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఇచ్చేయండ్రా కప్పు కూడా ఇచ్చేసేయండి



బిగ్ బాస్ సీజన్ 9 మొదలైన దగ్గర నుంచి సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో మీమ్స్.. ట్రోల్స్ పేలుతుంటాయి. ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్ లో రచ్చ రచ్చ జరుగుతుంది. ఇప్పటికే సీజన్ 9 67 రోజులు పూర్తి చేసుకుంది. ఇప్పటికే హౌస్ నుంచి కొందరు ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేశారు. ప్రస్తుతం హౌస్ లో 11 మంది మాత్రమే ఉన్నారు. ఇక ఈ వారం హౌస్ నుంచి ఒకరు ఎలిమినేట్ అయ్యి బయటకు రానున్నారు. ఈ వారం నామినేషన్స్ లో దివ్య, సంజన, సుమన్ శెట్టి, భరణి, నిఖిల్ , గౌరవ్, కళ్యాణ్, డిమాన్ పవన్, తనూజ, రీతూ చౌదరి ఉన్నారు. ఇమ్మాన్యుయేల్ ఒక్కడే ఈ వారం నామినేషన్స్ నుంచి తప్పించుకున్నాడు. మిగిలిన పదిమందిలో ఒకరు ఈ వారం హౌస్ నుంచి బయటకు రానున్నారు. బిగ్ బాస్ సీజన్ 9 మొదలైన దగ్గర నుంచి సీరియల్ నటి తనూజ ముందంజలో ఉంటుంది. బిగ్ బాస్ టీమ్ కూడా ఆమెనే ఎక్కువ హైలైట్ చేస్తున్నారు. ఆమె ఏం చేసినా కూడా అబ్బా..! సూపర్..!! అంటూ ఆమెను తెగ లేపుతున్నారు. ఆమె ఏదైనా తప్పు చేస్తే అసలు ఎక్కడా కూడా చూపించడం లేదు.. అలాగే వారాంతంలో వచ్చే నాగార్జున కూడా తనుజను పెద్దగా తిట్టింది కనిపించలేదు. దాంతో ఆమెను బిగ్ బాస్ దత్తపుత్రిక, ముద్దుబిడ్డ అంటూ సోషల్ మీడియాలో ఓ రేంజ్లో మీమ్స్..ట్రోల్స్ పేలుతున్నాయి. ఇక రీసెట్ గా హౌస్ లో తనూజ రాణిగా మారింది. ప్రస్తుతం హౌస్ లో ఉన్న మెంబర్స్ ను రాజు , రాణులు, కమాండర్లు, పనోళ్ళు , ప్రజలు అంటూ డివైడ్ చేశారు.. మొదట్లో కళ్యాణ్ రాజుగా, దివ్య, రీతూ రాణులుగా ఉన్నారు. ఇక నిన్నటి ఎపిసోడ్ లో కళ్యాణ్ ను తప్పించి.. తనూజను రాణిని చేశారు. దాంతో సోషల్ మీడియాలో మీమ్స్ పేలుతున్నాయి.

## సమంత టు శ్రీలీల స్పెషల్ సాంగ్స్‌తో ఫిదా చేస్తున్న హీరోయిన్లు





సినిమా అంటేనే ట్రెండ్. ఎప్పటికప్పుడు మారి పోతూ ఉంటుంది. ఒకప్పుడు బాలీవుడ్‌కు పరిమితమైన స్పెషల్ సాంగ్స్ ట్రెండ్ కొన్నేళ్ల క్రితం టాలీవుడ్‌లో మొదలైంది. స్టార్ సినిమా హీరో నుంచి చిన్న హీరో వరకు దాదాపు ప్రతి సినిమాలోనూ స్పెషల్ సాంగ్ ఉండాల్సిందే. దానికి థియేటర్లలో అభిమానులు స్టెప్పులు వేయాల్సిందే. ఇదివరకు స్పెషల్ సాంగ్స్ చేయడానికి ముంబై భామలను తీసుకొచ్చేవారు మన దర్శక నిర్మాతలు. తర్వాత కాస్త ట్రెండ్ బడ్జెట్ ఎక్కువగా పెట్టే అవకాశం ఉంటే బాలీవుడ్ నుంచి తీసుకొచ్చి స్టెప్పులు వేయించేవారు. అనంతరం మరింత సాహసం చేసి హాలీవుడ్ నుంచి కూడా భామలను తీసుకొచ్చి మన స్టార్ల పక్కన ఐటమ్ సాంగ్స్ చేయించారు. అయితే, కొన్నేళ్లుగా మన సినిమాల ట్రెండ్ బాగా మారిపోయింది. హీరోయిన్లతో ఐటమ్ సాంగ్స్ చేయించడం మొదలుపెట్టారు. ఒకప్పుడు సీనియర్ హీరోయిన్లతో ఐటమ్ నంబర్స్ చేయించిన మన దర్శకులు ఇప్పుడు సినిమాల్లో ఇంకా నటిస్తున్న హీరోయిన్లతోనే సాంగ్స్ చేయిస్తూ అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీనియర్ హీరోయిన్ కాజల్ అగర్వాల్, శ్రియా శరణ్, సమంత, అనుష్క, తమన్నా కూడా స్టార్ హీరోల సినిమాల్లోనే కాకుండా చిన్న సినిమాల్లో కూడా స్పెషల్ సాంగ్స్‌కు ఆడిపాడారు. చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో స్పెషల్ సాంగ్‌లో నర్తించేందుకు మిల్కీ బ్యూటీ తమన్నా రెడీగా ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా వరుస అవకాశాలు దక్కించుకుంటున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల కూడా ఐటమ్ సాంగ్ చేసి అభిమానులను ఉర్రూతలూగించింది. తల్లి పాత్రలు.. ఐటమ్ సాంగ్స్. సీనియర్ హీరోయిన్ శ్రియ.. ఒకవైపు తల్లి పాత్రలు చేస్తూనే ఐటమ్ నంబర్స్‌లో కూడా నటిస్తోంది. నాన్ వయొలెన్స్ అనే సినిమాలో 'కనకం' అనే ఐటమ్ సాంగ్‌లో ఆడిపాడింది. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియోలో శ్రియ అందాలను ఆరబోసిందని నెటిజన్లు కామెంట్ పెడుతున్నారు. %టా+%లో డీజే భామడీజే టిల్లు సినిమాతో యూత్‌లో క్రేజ్ తెచ్చుకున్న నేహా శెట్టి.. పవన్ కల్యాణ్, సుజీత్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఓజీ'లోని ఐటమ్ నెంబర్‌లో ఆడిపాడింది. టిల్లు సినిమాలోని క్యారెక్టర్, అందంతో యూత్‌లో ఒక్కసారిగా క్రేజ్ తెచ్చుకున్న నేహాశెట్టి స్పెషల్ సాంగ్‌లో నర్తించి క్రేజ్‌నుమరింత పెంచుకోవాలని ఆరాటపడుతోంది. ఈసారి రాంచరణ్‌తో. రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమాలో ఐటమ్ సాంగ్ చేయడానికి శ్రీలీల గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇప్పటికే కిసిక్ అంటూ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చి సూపర్ హిట్ అయిన పుష్ప 2లో ఐటమ్ సాంగ్ చేసి స్క్రీన్‌ను షేక్ చేసిన విషయం తెలిసిందే. సినిమాల్లో హీరోయిన్లుగా నటిస్తూనే క్రేజ్ మరింత పెంచుకునేందుకు ఐటమ్ సాంగ్స్‌లోనూ నటించేస్తున్నారు. సమంత, కాజల్ అగర్వాల్, పూజా హెగ్డే, తమన్నా కూడా తమ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే స్పెషల్ సాంగ్స్‌లో నర్తించి మెప్పించారు. అదే ట్రెండ్ ను ఫాలో అవుతూ క్రేజ్‌తోపాటు భారీగా రెమ్యునరేషన్ అందుకుంటున్నారు నేటి హీరోయిన్లు. అందం ఉన్నప్పుడే డబ్బు కూడబెట్టుకోవాలనే ఫార్ములాను ఫాలో అయిపోతున్నారు.


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com